Air conditions
up to 50 % discount
Daikin lloyd voltas bluestar lg
Samsung carrier kelvinater etc.
COOLERS AVAILABLE
ADITH ELECTRONICS
9000737332, 9246150400
E-MAIL: adithvrc@yahoo.co.in

# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

MAHESH KUMAR KOVURY CELL:9885824338
STOOP
TAILORS&TEXTILES
SUITING,SHIRTING&READYMADES
MEN'S WEAR&KID'S WEAR
18-3-4,
BESIDE OLD POLICE STATION,
CHATRINAKA

సంపుటి: 3 సంచిక: 120, పేజీలు - 08
గురువారం, జూలై 20, 2023 వెల: 5 రూ/.
Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

# తెలంగాణలో ఎడతెరపిలేని వర్షాలు



## తెలంగాణలో ఎడతెరపిలేని వర్షాలు

**- రంగంలోకి ఎమర్జెన్సీ బృందాలు**

తెలంగాణలో ఎడతెరపిలేని వర్షాలు కురుస్తున్నాయి. ఆయా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో వాగులు, వంకలు పొంగుతున్నాయి. ఇక హైదరాబాద్‌లో అయితే లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. దీంతో అన్ని శాఖలు అప్రమత్తమయ్యాయి. ఇప్పటివరకు ఎలాంటి నష్టం జరగలేదని మరో రెండు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు ఉన్న నేపథ్యంలో ఆయా జిల్లాల్లో అధికారులు అన్ని రకాలుగా అలర్ట్‌గా ఉండాలని మంత్రులు, ఉన్నతాధికాలు ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు రంగంలోకి దిగాయి.



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర యంత్రాంగం అప్రమత్తమైంది. అన్ని శాఖల అధికారులు అలెర్టయ్యారు. చేపట్టాల్సిన అత్యవసర చర్యలపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి శాంతి కుమారి అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రానున్న 48 గంటలలో రాష్ట్రంలో ప్రధానంగా ఉత్తర తెలంగాణా జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అన్ని శాఖల ఉన్నతాధికారులు, సంబంధిత జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఉమ్మడి మెదక్, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలో భారీ వర్ష సూచన ఉందని అదేవిధంగా దక్షిణ తెలంగాణా జిలాల్లో ఒక మోస్తరు వర్షం ఉంటుందని తెలిపారు.

### అందుబాటులో ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

అత్యవసర పరిస్థితుల్లో సహాయపడేందుకు వీలుగా వరంగల్,

6లో

# రెండ్రోజులు సెలవులు

**- కేసీఆర్ ఆదేశాలు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మూడు రోజులుగా ఎడ తెరిపిలేని వర్షాల కారణంగా జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని రకాల విద్యాసంస్థలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు నేడు, రేపు (జూలై 21, 22) రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించాలని సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈ మేరకు చర్యలు తీసుకోవాల్సిందిగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ముఖ్యమంత్రి ఆదేశించారు. అత్యవసర సేవలు అయిన వైద్యం, పాల సరఫరా లాంటివి కొనసాగుతాయని సీఎం తెలిపారు. అదే సందర్భంలో ప్రయివేట్ సంస్థలు కూడా వారి వారి కార్యాలయాలకు సెలవులు ప్రకటించేలా చర్యలు చేపట్టాలని కార్మికశాఖను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

# ఏ ఒక్కరినీ వదిలిపెట్టం

**- మణిపూర్ ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ**
**- నిందితులను వదిలిపెట్టే ప్రసక్తి లేదని వెల్లడి**
**- ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో వైరల్**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మణిపూర్‌లో ఇద్దరు గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలకు ముందు మీడియాతో మాట్లాడిన ప్రధాని మోదీ మణిపూర్ ఘటన దేశానికి సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. నిందితులు ఏ ఒక్కరినీ వదిలిపెట్టేది లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. ఇదే సమయంలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సజావుగా సాగేందుకు ప్రతిపక్షాలు సహకరించాలని మోదీ విజ్ఞప్తి చేశారు. ప్రజా సమస్యలను పార్లమెంటులో చర్చించేందుకు అన్ని పార్టీల నేతలు సంయమనంతో ఉండాలని కోరారు. మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన నా హృదయాన్ని తీవ్రంగా కలచివేసింది. ఈ ఒక్క ఘటన భారతీయులందరినీ సిగ్గుపడేలా చేసింది. ఆ మణిపూర్ మహిళలకు జరిగిన ఘోరాన్ని

6లో



# పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు

**- జగన్ సర్కారు కీలక ఆదేశాలు - పవన్ తో పాటు ఈనాడు, జ్యోతికి షాక్**
**- ప్రాసిక్యూషన్ కు అనుమతి**






**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో వాలంటీర్లపై నిరాధార ఆరోపణలు చేసిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తో పాటు ఆ వ్యాఖ్యల్ని ప్రచురించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలపై ప్రాసిక్యూషన్ కు అనుమతిస్తూ జగన్ సర్కార్ ఇవాళ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ జీవో జారీ చేసింది. ఇందులో వాలంటీర్లపై పవన్ చేసిన వ్యాఖ్యలు, వాటిని

6లో

# పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరి భవిష్యత్‌కు గ్యారంటీ

**- చంద్రబాబు వినూత్న ఆలోచన**

అమరావతి (ప్రశ్న న్యూస్) ప్రజలతోపాటు కార్యకర్తలు, నేతల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉండేలా టీడీపీ అధినేత చంద్రబాబు సరికొత్త కార్యాచరణ ప్రకటించారు. పార్టీ ముఖ్య నేతలతో ఆయన నివాసంలో దాదాపు 3గంటలపాటు సమావేశమై వచ్చే ఎన్నికలకు సన్నద్ధతపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వంపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఓటు రూపంలో అనుకూలంగా మార్చుకునే విధానాన్ని చంద్రబాబు నేతలకు వివరించారు. బూత్ స్థాయి నుంచి ఇన్‌ఛార్జ్ వరకూ యాక్షన్ ప్లాన్ తయారు చేసుకునేలా రూపొందించిన కార్యాచరణను నేతల ముందు ఆవిష్కరించారు.



### పార్టీ కోసం పని చేసే ప్రతి ఒక్కరి పనితీరుపై అసెస్‌మెంట్

బూత్ స్థాయి నుంచి ఇన్‌ఛార్జ్ వరకు ప్రతి

6లో

# రేవంత్‌రెడ్డికి మరింత బలం

**- కాంగ్రెస్ ఎన్నికల కమిటీ ఏర్పాటు**



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ కాంగ్రెస్‌లో ఎన్నికల సందడి నెలకొంది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఆ పార్టీ నేతలు ఇప్పటినుంచే సిద్ధమవుతున్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ విజయంతో ఇక్కడి నేతల్లో కూడా జోష్ నెలకొంది. మరోవైపు కాంగ్రెస్ అధిష్టానం కూడా తెలంగాణపై ప్రత్యేక ఫోకస్, రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహ రచన చేస్తుంది. ఈ క్రమంలోనే కాంగ్రెస్ అధిష్టానం నుంచి మరో కీలక ప్రకటన వెలువడుతుంది. తెలంగాణ ఎన్నికల కోసం కాంగ్రెస్ కమిటీ ఏర్పాటు చేసింది. టీపీసీసీ చీఫ్ రేవంత్, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సహా 26 మంది సభ్యులకు ఈ కమిటీలో


6లో

# అరెస్ట్ చేసుకోండి

**- ఏపీ ప్రభుత్వానికి జనసేనాని సవాల్**

**అమరావతి (ప్రశ్న న్యూస్)** తనను అరెస్ట్ చేసుకోవచ్చని చిత్రవధ చేసుకోవచ్చని జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ ఏపీ ప్రభుత్వానికి సవాల్ చేశారు. వైసీపీ కి రాజీనామా చేసిన పంచకర్ల రమేష్ జనసేన పార్టీలో చేరిన సందర్భంగా మంగళగిరి పార్టీ ఆఫీసులో పవన్

6లో



# దిగ్భ్రాంతి నుంచి బయటపడని బండి

హైదరాబాద్ / న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పదవి నుంచి తొలగించిన నాటి నుంచి బండి సంజయ్ ఇంకా నారాజ్ గానే ఉన్నారు. తనను ఎందుకు తొలగించారో ఇప్పటికీ అర్థం కావడం లేదని ఆయన తన సన్నిహితుల వద్ద వాపోతున్నారు. అధ్యక్ష పదవి నుంచి తొలగించిన తర్వాత 15 రోజులకు

6లో



# మైనార్టీలకు శుభవార్త

**- మైనార్టీలకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త**
**- లక్ష రూపాయల సాయంపై కీలక ప్రకటన**
**- రెండు మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ సర్కారు మరో అదిరిపోయే ప్రకటన చేసింది. రాష్ట్రంలోని మైనార్టీలకు ప్రభుత్వం లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించనున్నట్లు మంత్రి హరీశ్ రావు ప్రకటించారు. హైదరాబాద్ నగరంలో నిర్వహించిన మైనార్టీ ఛైర్మన్ల అభినందన సభలో పాల్గొన్న హరీశ్‌రావు మైనార్టీలకు ఈ శుభవార్త వినిపించారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఈ ఆర్థిక సాయం అందజేస్తామని మంత్రి స్పష్టం చేశారు. మైనార్టీలకు ఆర్థిక సాయంపై ఇప్పటికే

6లో



# చంద్రుడికి మరో అడుగు దూరంలో

**చంద్రయాన్-3 నాలుగో కక్ష్య పెంపు విజయవంతం**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** చంద్రయాన్-3 ప్రయోగం విజయం వైపు మరో అడుగు వేసింది. చంద్రుడిపై పరిశోధనలకు గానూ ప్రయోగించిన చంద్రయాన్-3 వ్యోమనౌక చంద్రుడికి సమీపించే దిశలో సాగుతోంది. ఇప్పటి వరకు మూడో కక్ష్యలో భూమి చుట్టూ చక్కర్లు కొట్టిన ఈ వ్యోమనౌకకు సంబంధించిన నాలుగో కక్ష్య పెంపును అంతరిక్ష పరిశోధన సంస్థ గురువారం విజయవంతంగా పూర్తి చేసింది. బెంగళూరులోని ఇస్ట్రాక్ కేంద్రం నుంచి ఈ విన్యాసాన్ని చేపట్టింది. చంద్రయాన్-3కి సంబంధించిన ఐదో, చివరి కక్ష్యను పెంచేందుకు జులై 25న మధ్యాహ్నం 2 గంటల నుంచి 3 గంటల మధ్య చేపడతామని వెల్లడించింది. చంద్రయాన్-3 ప్రయోగం తర్వాత అందుకు

6లో



# నడిరోడ్డుపై కిషన్ రెడ్డి అరెస్ట్

**- బీజేపీ చలో బాటసింగారం పిలుపు**
**- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అరెస్ట్**
**- ఆ కార్యక్రమానికి అనుమతి లేదని అరెస్టు చేసిన పోలీసులు**
**- రాష్ట్రపతి, స్పీకర్‌కు కిషన్ రెడ్డి లేఖ**

6లో



# ఆర్టీసీ బస్సు ఎక్కినా గొడుగు కావాల్సిందే

- ప్రయాణికులకు తప్పని పల్లె వెలుగు బస్సుల కష్టాలు
- ఇదేం కర్మ రా బాబు అంటున్న సామాన్య జనం
- ఆర్టీసీ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు
- ప్రయాణికుల సమస్యలు తీర్చడంలో పూర్తిగా విఫలమైన ఎండి సజ్జనార్, చైర్మన్, మంత్రి






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాను రాను రాజు గుర్రం ఏదో అయిన చందంగా తయారైంది తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ తీరు. పేద మధ్య తరగతి ప్రజలకు రవాణా రంగంలో ఎంతో కాలంగా చేదోడుగా ఉంటూ ఆర్టీసీ తమకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. తక్కువ ఖర్చుతో గమ్యస్థానం చేర్చుతూ సామాన్య ప్రజానీకానికి చేరువైన ఆర్టీసీ ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వ హయాములో సరైన నిర్వహణ లేక అబాసు పాలవుతూనే ఉందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది ఎంతలా అంటే కొన్ని దృశ్యాలు చూస్తే నవ్వుకోవడమే మన వంతవుతుందంటే ఆశ్చర్యార్థకమేమీ కాదు. ఆర్టీసీకి ఎండి, చైర్మన్, మంత్రి ఉండి కూడా నిర్వహణలో పూర్తిగా విఫలం చెందుతున్నారు. వర్షాకాలం ప్రారంభమైందంటే ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం అంత ఆషామాషీ కాదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఆర్టీసీ డిపో లో బస్సుల నిర్వహణ లోపం కారణంగా ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. గురువారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు షాద్ నగర్ నుండి హైదరాబాద్ బయలుదేరిన (ఏపీ28జెడ్6083) పల్లె వెలుగు బస్సులో ప్రయాణించిన వారి పరిస్థితి చూస్తే అయ్యో పాపం అనకమానరు. వర్షాలు కురుస్తుండటంతో బస్సులో ప్రయాణం చేసిన కాసేపైనా వానకు తడవకుండా ఉంటామని భావించిన ప్రయాణికులకు బస్సులో ఉన్నా వర్షం బాధ తప్ప లేదని చెప్పవచ్చు. పల్లె వెలుగు బస్సుల నిర్వహన ఏ మాత్రము సరిగ్గా లేకపోవడంతో వానకు బస్సు పూర్తిగా కురిసింది. దీంతో బస్సులో ఉన్న ప్రయాణికులు తమ వెంట తెచ్చుకున్న గొడుగులను తెరచి సీట్లలో కూర్చోవడం చూసిన వారికి వింతగా కనిపించింది. ప్రజా రోడ్డు రవాణా వ్యవస్థ పై పాలకులకు, ఉన్నత అధికారులకు ఎందుకింత అలుసు అంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే టికెట్ ధరలను పెంచిన ఆర్టీసీ ప్రజల సౌకర్యాలు మాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆర్టీసీ ఎండి సజ్జనార్, చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ రెడ్డి, మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఒక్కసారి ఈ సమస్యపై స్పందించి తమ పాలన ఎంత అధ్వాన్నంగా ఉందో అర్థం చేసుకొని ఇకముందు ఇలాంటి పరిస్థితులు రాకుండా ముందు జాగ్రత్త పడతారని ఆశిద్దాం.

## ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరైన చర్యలు చేపట్టాలి

భారీ వర్షాలతో అధికారులు అప్రమత్తంగా ఉండి చర్యలు తీసుకోవాలి

ఎమ్మెల్యే శ్రీధర్ బాబు



మంథని( ప్రశ్న న్యూస్) ఎడతెరపి లేకుండా గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సరైన చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు భూపాల్ పల్లి, పెద్దపల్లి జిల్లాకు సంబంధించిన అధికారులకు సూచించారు. గోదావరినదీ ప్రవాహం పెరగడంతో గోదావరి,మానేరు పరివాహ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అటువైపు వెళ్ళకూడదని, పురాతన బ్రిడ్జిల మీద నుండి రవాణా చేసేవారు తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ ప్రజలను కోరారు. భారీ వర్షాల కారణంగా జనజీవనం స్థంభించిపోవడంతో ప్రమాదాలు జరగకుండా ప్రజలు తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ముందస్తు సమాచారం తెలియజేయాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రభలకుండా పారిశుద్ధ్య సిబ్బంది శానిటైజేషన్ చర్యలు చేపట్టాలని, అధికారులు పర్యవేక్షించాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు.భారీ వర్షాల నేపథ్యంలో మంథని నియోజకవర్గంలో వివిధ శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సరైన చర్యలు చేపట్టాలన్నారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

## మానవత్వానికి మారుపేరు జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధు



మంథని (ప్రశ్నన్యూస్ ) ఆ పదలో ఉన్నామంటే నేనున్నానంటూ భరోసా కల్పించే నాయకుడు పుట్ట మధూకర్. నియోజకవర్గంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అండగా నిలిచే జడ్పీ చైర్మన్ మధూకర్ మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు గురువారం కమాన్ పూ ర్ మండలంలో జరిగే పలు కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వెళ్తున్న క్రమంలో రామగిరి మండలం జేఎన్టీయూ కళాశాల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఏడేల్లీ భాస్కర్ రెడ్డి అనే సెంటనరి కాలనీ కి చెందిన సింగరేణి కార్మికుడు గాయపడగా వెంటనే స్పందించి ఘటనా స్థలానికి చేరుకొని గాయపడ్డ కార్మికుడిని ఆసుపత్రికి తరలించి మానవత్వాని చాటుకుని మారుపేరుగా నిలిచారు.

# రాష్ట్రం వచ్చాక కల్వకుంట్ల కుటుంబమే బాగుపడింది

- బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు

డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్

పెద్దపల్లి( ప్రశ్న న్యూస్) ప్రత్యేక తెలంగాణ కోసం ఎందరో ప్రాణ త్యాగాలు చేస్తే,రాష్ట్రం వచ్చాక మాత్రం కల్వకుంట్ల కుటుంబమే బాగుపడిందని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. పెద్దపల్లి ఎన్.ఎస్ గార్డెన్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణలో కోట్ల రూపాయల ప్రజల సంపదను అక్రమంగా దోచుకొని బాగుపడింది ముఖ్యమంత్రి కుటుంబమేనని విమర్శించారు. కేసీఆర్ మనుమడు రూ.40 లక్షల పాకెట్ మనీతో ఓ ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తే,కనీసం రూ.4 కూడా ప్యాకెట్ మనీ ఇవ్వలేని దుస్థితిలో పేద వర్గాలవారు బతుకుతున్నారని అన్నారు.టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ కోసం ఆరేళ్లుగా నిరీక్షిస్తున్న అభ్యర్థులకు ఖాళీగా ఉన్న 20 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని . 2013లో జీహెచ్ఎంసి కాంట్రాక్టు కార్మికుల సభలో రాష్ట్రానికి కాంట్రాక్టు ముఖ్యమంత్రి ఉంటాడా అనే అవహేళనగా మాట్లాడిన కేసీఆర్ అధికారంలోకి వచ్చి 10 ఏళ్లయిన కాంట్రాక్టు పారిశుద్ధ్య కార్మికులను ఎందుకు పర్మినెంట్ చేయలేదని ప్రశ్నించారు.కరోనా సమయంలో దేశాన్ని కాపాడిన పారిశుద్ధ్య కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్ చుట్టూ పేదల అసైన్డ్ భూములను ప్రభుత్వమే గుంజుకుంటూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలకు 2.60 లక్షల ఇండ్లు కట్టిస్తామన్న హామీ ఇంకా పునాదుల దశలోనే ఉన్నాయని . ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్ నిధుల ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు.స్పెషల్ పోలీస్ కానిస్టేబుల్ రిక్రూట్మెంట్ లో వేలాదిమంది లబ్ధిదారులకు అన్యాయం చేసే జీవో నెం.46 సవరించాలన్నారు. బీసీల అభివృద్ధికి ఇప్పటి వరకు సీఎం కేసీఆర్‌కు ఒక యాక్షన్ ప్లాన్ అంటూ లేదన్నారు.బీసి కుల,చేతి వృత్తుల రుణాల కోసం లక్షల్లో దరఖాస్తులు చేసుకుంటే కేవలం మొక్కుబడిగా ప్రభుత్వం రూ.100 కోట్లు విడుదల చేయడం ఏ విధంగా బీసీలకు న్యాయం జరుగుతుందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.దళిత బంధుకు మార్గదర్శకాలు విడుదల చేయడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు.దళిత బంధు లబ్ధిదారుల ఎంపిక అధికారపార్టీ ఎమ్మెల్యే చేతుల్లో పెట్టి దళితబంధును బీఆర్ఎస్ బంద్ గా మార్చారని విమర్శించారు.బడ్జెట్‌లో కేటాయించిన కేటాయింపుల్లో ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదన్నారు. గిరిజనులు, ముస్లీం రిజర్వేషన్లు పెంచడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఎస్సీ కార్పొరేషన్ రుణాల కోసం 6 లక్షల మంది దరఖాస్తు చేసుకుంటే 2018 నుండి ఇప్పటివరకు రుణాలు మంజూరు కాలేదన్నారు. భూమిలేని నిరుపేదలకు భూములు పంచి, అసైండ్ భూములకు పట్టాలు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్నారు.వచ్చే ఎన్నికల్లో బీసీలకు 60 సీట్లు ఇచ్చే ఏకైక పార్టీ బీఎస్పీనేనన్న ఆయన దమ్ముంటే కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు బీసీలకు ఎన్ని సీట్లు కేటాయిస్తారో ప్రకటించాలని సవాలు విసిరారు. బీఎస్పీ అధికారంలోకి వచ్చిన వెంటనే జనాభా నిష్పత్తి ప్రకారం కాంట్రాక్టులన్నీ రిజర్వేషన్ల ప్రకారం కేటాయిస్తామన్నారు. కాంగ్రెస్,బిజెపి, బిఆర్ఎస్ లో ఉన్న బీసీ,ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ నేతలు రాజీనామా చేసి బీఎస్పీలో చేరాలని పిలుపునిచ్చారు. తలసరి ఆదాయం పెరిగిందని పదే పదే చెప్పే కేసీఆర్ ఎవరి తలసరి ఆదాయం పెరుగుతుందో చెప్పాలన్నారు.రోజుకొక కొత్త తరహా వాగ్దానాలతో ప్రజలను మభ్యపెడుతూ కాలం వెళ్లదీస్తున్నారని విమర్శించారు. పెద్దపల్లికి ఆర్టీసీ బస్సు డిపో తేవడంలో, ఎల్లమ్మ చెరువును మినీ ట్యాంక్ బండ్ చేయడంలో స్థానిక ఎమ్మెల్యే విఫలమయ్యారన్నారు .సుల్తానాబాద్ లో ఓ పక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంలేదు కానీ,బీఆర్ఎస్ నేతల



మల్టీప్లెక్స్ కంప్లెక్స్ మాత్రం నిర్మాణం జరుగుతుందని విమర్శించారు.సుల్తానాబాద్ చౌరస్తాకు తెలంగాణ ఉద్యమకారుడు వైకుంఠపతి ముదిరాజ్ పేరు పెట్టడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. అకాల వర్షానికి పంట నష్టపోయిన సుల్తానాబాద్ రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. రైతులకు మద్దతు ధర, పంట కొనుగోలు కోసం త్వరలోనే బీఎస్పి మహా ఉద్యమం చేపట్టనున్నట్లు తెలిపారు.
పెద్దపల్లిలో మురికివాడల్లో నివసించే పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మానేరు వాగులో ఇసుక అక్రమ రవాణాపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. ఈ సమావేశంలో బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి దాసరి హనుమయ్య, బీఎస్పీ నియోజకవర్గ ఇన్చార్జి దాసరి ఉష, జిల్లా అధ్యక్షులు గొట్టే రాజు, ఉపాధ్యక్షులు తోట వెంకటేష్ పటేల్ జోనల్ మహిళా కన్వీనర్ కుమ్మరి సవిత, జిల్లా ఇంచార్జ్ బాల కళ్యాణ్ పంజా, మొలుమూరి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మంథని పట్టణంలో కొన్ని వార్డులను కలియతిరిగిన పుట్ట శైలజ



మంథని( ప్రశ్న న్యూస్ ) మంథని పట్టణంలోని గంగాపురి ఎరుకలగూడెం లలో సందర్శించి స్థానిక ప్రజలతో సీజనల్ వ్యాధుల రాకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ తెలియజేస్తూ జరుగుతున్న పలు పనుల స్థలాలను పరిశీలించిన మంథని మున్సిపల్ ఛైర్పర్సన్ పుట్ట శైలజ ఆమె వెంట బుద్యార్థి రాణి బత్తుల విజయలక్ష్మి కౌన్సిలర్లు శ్రీపతి బానయ్య గుండ విజయలక్ష్మి పాపారావు కాయితి సమ్మయ్య గర్రెపల్లి సత్యనారాయణ కుర్రు లింగయ్య పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అధికారంలోకి కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా కృషి చేస్తా : రాంమ్మూర్తి నాయక్

- కారేపల్లిలో గడప గడపకు కాంగ్రెస్
- బ్రహ్మారథం పట్టిన ప్రజలు
- భారీ వర్షంలోను కాంగ్రెస్ మ్యానిఫెస్టో వివరిస్తున్న టిపిసిసి సభ్యులు రాంమ్మూర్తి నాయక్
- భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరిన కారేపల్లి మండల ప్రజలు



ఖమ్మం బ్యూరో (ప్రశ్న న్యూస్) వైరా నియోజకవర్గం కారేపల్లి మండల పరిధిలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాలైన గుట్ట కింది గుంపు, సూర్య తండా,బజ్జ తండా, గేట్ కారేపల్లి, దుబ్బ తండా, కమలాపురం, కారేపల్లి గ్రామాల్లో వైరా నియోజకవర్గ టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ విస్తృతంగా పర్యటించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ గ్రామానికి స్వయంగా వెళ్లి, ప్రజల నుండి అనేక సమస్యలను తెలుసుకుంటూ, గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కురుస్తున్న వర్షంలో కాలినడకన గ్రామాల్లో పర్యటించిన రామ్మూర్తి నాయక్ జలమయమైన రోడ్లను పరిశీలించి, బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరిని ప్రజలకు వివరించి, కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే గ్రామాలు సస్యశ్యామలంగా మారుతాయిని ప్రజలకు తెలియజేస్తూ వారికి ధైర్యాన్ని ఇచ్చారు. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయని అవి దాటే సాహసం ఎవరు చేయకూడదని, ఇళ్ల నుండి ఎవరు కూడా బయటికి రాకుండా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లోనే బయటికి రావాలని, విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని, పొలాల్లో మోటార్ల వద్ద రైతులు జాగ్రత్త వహించాలని పలు జాగ్రత్తలు తెలిపారు. అనంతరం మండల వ్యాప్తంగా పలువురిని పరామర్శించి పలు కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేసి, వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని టిపిసిసి సభ్యులు ధరావత్ రాంమ్మూర్తి నాయక్ వారికి మనోధైర్యాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, ఎంపీటీసీ పార్వతి, బద్రు నాయక్, ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ మనీయార్, ఓం ప్రకాష్, బాబు, రాందాస్, మాలోత్ వీరన్న, లకావత్ రాజేష్, హనుమ, ఇస్లావత్ రాజేష్, గమిడి నరసింహారావు, బాబురావు మరియు మండల నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజులు ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు సెలవులు ముఖ్యమంత్రి కేసీఆర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)ఎడతెరిపిలేని వర్షాల కారణంగా, జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని రకాల విద్యాసంస్థలు సహా అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు రేపు, ఎల్లుండి (శుక్ర, శనివారాలు) రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు ఆదేశించారు. వైద్యం, పాల సరఫరా తదితర అత్యవసర సేవలు కొనసాగుతాయని సీఎం తెలిపారు. అదే సందర్భంలో ప్రయివేట్ సంస్థలు కూడా వారి వారి కార్యాలయాలకు సెలవులు ప్రకటించేలా చర్యలు చేపట్టాలని కార్మికశాఖను సీఎం కేసీఆర్ ఆదేశించారు.

## తప్పుడు ప్రచారాలు.. తప్పుడు ఆరోపణలు

**గుంటూరు** గుంటూరు జిల్లా వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్ర హ్మనాయుడుపై భూ కబ్జా ఆరోపణలు వెల్లువెత్తుతు న్నా యి. వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో 175 ఎకరాలకు పైగా ప్రభు త్వ భూమిని ఆక్రమించి తద్వారా 50 కోట్ల బ్యాంకు రుణం పొంధరంటూ హైకో ర్టులో ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలైంది.మాల్యారి ఆగ్రోటెక్, శ్రీవత్స వ ఫుడ్ ప్రైవేట్ లిమిటెడ్ అనే కంపెనీ ల ద్వారా వందలాది ఎకరాల ప్రభుత్వ భూమిలో అక్ర మ మార్గాల విక్రయ పత్రాలు సృష్టించి తద్వారా బ్యాం కు రుణం పొందారన్న వార్తలపై నేరుగా ఎమ్మెల్యే స్పం దించారు.తనపై కొంతమం ది కావాలనే విమర్శలు చేస్తు న్నారని చెప్పారు.తప్పుడు ప్రచారాలు చేస్తూ రాజకీయ మనుగడ కోసమె ఇలాంటి ఆరోపణలు చేస్తూన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు ఆ బ్యాంక్ లో అకౌంట్ లేనప్పుడు ఏవిధంగా లోన్ తీసుకుంటానని ప్రశ్నించా రు.

## దళిత యువకుడిపై దాడి దారుణం

**ఒంగోలు** ఒంగోలులో యువకుడిపై దాడి ఘటన దారుణమని మాజీ ఎంపీ హర్ష కుమార్ అన్నారు. బాధితుడిని కలిసేందుకు ఒంగోలు ఎస్పీ కార్యాలయం ని కి వచ్చిన ఆయన మీడియా తో మాట్లాడారు. బాధితుడు ఎస్పీ కార్యాలయంలో ఉన్నారంటేనే వచ్చామని, బాధితుడిని దాయాల్సిన అవసరం పోలీసులకేముందని ప్రశ్నించారు. ఎందుకు దాచారో పోలీసులే చెప్పాలని డిమాండ్ చేశారు. అతను నేరస్తుడే కావచ్చు.. కానీ శిక్ష వేసే అర్హత పోలీసులకు లేదన్నారు. ఆ యువకుడు నోట్లో మూత్రం పోశారంటే మనం ఎక్కడ ఉన్నామో... ఆలోచన చేయాలన్నారు. ఈ ప్రభుత్వంలో వరుసగా దళితులపై దాడులు జరుగుతున్నాయని తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు..
దళితులపై దాడి ఘటనలపై ఏపీ సీఎం చర్యలు తీసుకోవాలని కోరారు.. ఈ లాంటి చర్యలతో దళిత జాతి మొత్తానికి అభద్రతాభావం కలుగుతుందని హెచ్చరించారు.

## గుండ్లకమ్మపై విపక్షాల అసత్య ప్రచారాలు



**ఒంగోలు** ప్రకాశం జిల్లా గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లపై టీడీపీ ప్రతి పక్షాలు అసత్య ప్రచారాలు చేస్తున్నాయని సంత నూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు అన్నారు... మల్లవరం లోని గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలతో పాటు రైతులతో కలిసి గేట్లను పరిశీలించారు.. అక్కడ ఇంజనీరింగ్ అధికారులతో గేట్ల మరమ్మత్తుల అంశాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గేట్ల మరమ్మతులకు తక్షణ సాయం కింద 9 కోట్ల 40 లక్షల రూపాయల నిధులను మంజూరు చేశారని..ఆ పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. వచ్చే ఖరీఫ్ కు రఫీ పంటలకు సాగునీరుకు, తాగునీరుకు డోకా ఉండదని భరోసా ఇచ్చారు.. ప్రతిపక్ష టిడిపి ఇతర పార్టీలు చేస్తున్న అసత్య ప్రచారాలను నమ్మవద్దని రైతులను కోరారు.. నాడు నేడు అన్న విధంగా తెలుగుదేశం హయాంలో ప్రాజెక్టు పనితీరు నేడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రాజెక్టు పనితీరుపై బహిరంగ చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.. రైతులను అసత్య ప్రచారాలతో మోసపుచ వద్దన్నారు.. జగన్మోహన్ రెడ్డి హయాంలో రైతులు సుభిక్షంగా ఉన్నారని తెలిపారు..

# సంపాదకీయం

## కీలకంగా రీజినల్ పార్టీలు

ఇల్లు అలకగానే పండగ కాదు.. అనే సామెత తరహాలో ఇప్పుడు ఎన్డీఏ, 'ఇండియా' కూటముల ముందు పెను సవాళ్ళే ఉన్నాయి. పోటాపోటీగా కూటమిలోకి పార్టీలను చేర్చుకున్నాయి. మీకంటే మేమే బలవంతులం అని చెప్పుకునే ప్రయత్నం చేశాయి. సమావేశాలు పెట్టుకుని బలప్రదర్శనలు చేసుకున్నాయి. పార్టీల సంఖ్య పెరగడంతోనే బలపడ్డామని అవి భావించొచ్చు. కానీ అసలు తిప్పలు ఇప్పుడే మొదలుకానున్నాయి. కూటమిలోకి చేరిన ఆ పార్టీలకు టికెట్లు ఇచ్చి సంతృప్తిపర్చడం ఎన్డీఏకు, 'ఇండియా'కు అతి పెద్ద సమస్య. ఉత్తరాదిన హిందీ బెల్టులో బలపడడం 'ఇండియా' కూటమికి అతి పెద్ద సవాలు. దక్షిణాది రాష్ట్రాల్లో సీట్లు గెలుచుకోవడం బీజేపీకి శక్తికి మించిన పని.'ఇండియా' టీమ్‌లో డీఎంకే, తృణమూల్ కాంగ్రెస్, జేడీయూ, ఆర్జేడీ లాంటి కొన్ని రీజినల్ పార్టీలు స్ట్రాంగ్‌గా ఉన్నాయి. వెస్ట్ బెంగాల్, కేరళ లాంటి చోట్ల సీపీఎం సైతం బలంగానే ఉన్నది. వాటి మాటకు విలువిచ్చి కూటమిలో ఉంచుకోవడం కాంగ్రెస్‌కు అనివార్యం. సీట్ల కేటాయింపు దగ్గర పేచీ పెట్టుకోవాలని కాంగ్రెస్ అనుకోవడం లేదు. కర్ణాటక రిజల్టు వరకూ కాంగ్రెస్‌ను లెక్కచేయని ప్రాంతీయ పార్టీలు ఇప్పుడు ఆలోచనను మార్చుకున్నాయి. టికెట్ల కేటాయింపు మొదలు అధికారంలోకి వచ్చిన తర్వాత పోర్టుఫోలియోల పంపకాల వరకూ అనేక సవాళ్ళు 'ఇండియా' ముందున్న సవాళ్ళు. వీటిని అధిగమించడం కాంగ్రెస్‌కు కత్తిమీద సాము. యాంటీ-బీజేపీ ఐక్యత అప్పటిదాకా కొనసాగుతుందా లేక ఎన్సీపీ, శివసేన తరహాలో పార్టీలో చీలికలొచ్చి వీక్ అవుతుందా అనే అనుమానాలు లేకపోలేదు.ఏ కూటమిలో చేరకుండా ఉన్న బీఆర్ఎస్, తెలుగుదేశం, వైఎస్సార్సీపీ, బిజూ జనతాదళ్, బహుజన్ సమాజ్ పార్టీ తదితరాలు ఇప్పటివరకూ బీజేపీకి పరోక్షంగా సహకారం అందిస్తూనే ఉన్నాయి. వారి వ్యక్తిగత అవసరాలు కావచ్చు. అధికారంలో ఉన్నందున కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే ఆర్థిక ప్రయోజనాలు కారణం కావచ్చు. ఎన్నికల తర్వాత ఎన్డీఏ, 'ఇండియా' టీమ్‌ల మ్యాజిక్ ఫిగర్‌లో తేడా వస్తే ఏ పార్టీవైపు మొగ్గు చూపుతారనేది కీలకం. ఎందులో చేరడానికైనా తగిన వాతావరణాన్ని కల్పించుకున్నాయి.ఇప్పటివరకూ 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదంతో బీజేపీ దూకుడుగా వ్యవహరించింది. కర్ణాటకలో కాంగ్రెస్ గెలవడంతో పరేషాన్ అయింది. దక్షిణాదిన పవర్‌లో ఉన్న ఏకైక రాష్ట్రం చేజారిపోయిందనే ఆందోళనలో పడ్డది. కాంగ్రెస్ బలపడుతున్నట్లు గ్రహించింది. 'బీజేపీ ముక్త్ సౌత్ ఇండియా'గా మారుతుందేమోనని భయం పట్టుకున్నది. కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణతో పాటు కర్ణాటకలోనూ బీజేపీ ఏటికి ఎదురీత తప్పదనే అభిప్రాయానికి వచ్చింది. తెలుగుదేశం, అకాలీదళ్, జేడీయూ లాంటి పార్టీలు దూరమైనా ఇంతకాలం పట్టించుకోలేదు. బేఫికర్‌గానే వ్యవహరించింది. ఎక్కడో తేడా కొడుతుందని భయపడి హడావిడిగా ఎన్డీఏ భాగస్వామ్య పార్టీలతో మీటింగ్ పెట్టుకోక తప్పలేదు.బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమిలో 38 పార్టీలున్నా అందులో లోక్‌సభలో ప్రాతినిధ్యం లేనివే ఎక్కువున్నాయి. అయినా వాటి అవసరం ఏర్పడింది. గతంలో ఎన్నడూ లేని తీరులో రెండు పార్టీల వ్యవస్థ తరహాలో రెండు కూటముల పరిస్థితి నెలకొన్నది. ఆరేడు పార్టీలు మినహా మిగిలినవన్నీ ఈ రెండు కూటముల కింద మొబిలైజ్ అయ్యాయి. ఇంతకాలం లెక్కలోకే రాని పార్టీలకు ఇప్పుడు ప్రాధాన్యత పెరిగింది. కుల సమీకరణాలు, ఓట్ల చీలిక, ప్రత్యర్థి కూటమిని ఇరుకున పెట్టడమే లక్ష్యంగా సమావేశాల్లో వ్యూహాలు ఖరారవుతున్నాయి. ఎంత చిన్న పార్టీ అయినా ఇప్పుడు వీఐపీ ట్రీట్‌మెంట్ లభిస్తున్నది. అవసరాలు, అవకాశవాదం, అధికారమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయి.యాంటీ-బీజేపీ భావజాలంతో ఉన్న పార్టీలన్నీ 'ఇండియా' (ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంటల్ ఇంక్లూజివ్ అలయెన్స్)గా ఏర్పడ్డాయి. పాట్నాలో జరిగిన సమావేశంలో 16 పార్టీలు పాల్గొంటే మూడు వారాల వ్యవధిలోనే అది 26కు పెరిగింది. ఆ మేరకు కొత్త పార్టీలను ఆకర్షించడంలో కాంగ్రెస్ సక్సెస్ అయింది. ముంబాయిలో జరిగే నెక్స్ట్ మీటింగ్ నాటికి మరిన్ని పార్టీలు వచ్చి చేరుతాయనే కాన్ఫిడెన్స్ పెరిగింది. అవసరమైతే ఒక మెట్టు దిగడానికి కూడా సిద్ధమైంది. అందుకే ప్రధాని రేసులో కాంగ్రెస్ లేదని ఆ పార్టీ అధినేత మల్లికార్జున ఖర్గే సంకేతాన్నిచ్చారు. ప్రధానిగా ఎవరుండాలనేది ఎన్నికల తర్వాతే ఖరారవుతుందని చెప్పాల్సి వచ్చింది. 'ఇండియా' కూటమికి నాయకత్వం వహించే చైర్‌పర్సన్‌పైనా నిర్ణయాన్ని వాయిదా వేసింది అందుకే.

ఇప్పటిదాకా ఎన్డీఏను బీజేపీ లెక్కచేయలేదు. బీజేపీ ఇప్పుడు హడావిడిగా పోలరైజేషన్‌పై ఫోకస్ పెట్టింది. రెండో టర్మ్‌లో ఫస్ట్ టైమ్ ఎన్డీఏ మీటింగ్ పెట్టాల్సి వచ్చింది. దాదాపు పాతికేళ్ళుగా ఉనికిలో ఉన్న ఎన్డీఏ గురించి మోడీ సీరియస్‌గా పట్టించుకోలేదు. సొంతంగానే మ్యాజిక్ ఫిగర్ స్థాయిలో సీట్లు రావడంతో ధీమాగా ఉన్నారు. తెలుగుదేశం, డీఎంకే, జేడీయూ, జేడీఎస్, శివసేన, అకాలీదళ్ లాంటి అనేక పార్టీలు దూరమవుతున్నా లెక్క చేయలేదు.

కానీ కర్ణాటక రిజల్టు తర్వాత అలర్ట్ కావాల్సి వచ్చింది. విపక్షాలన్నీ యాంటీ-బీజేపీ స్టాండ్‌తో ఐక్యమవుతుండడంతో ఎన్డీఏను స్ట్రాంగ్ చేసుకోవడం ఆయనకు అనివార్యంగా మారింది. విపక్ష కూటమికంటే ఎక్కువ పార్టీలను చేర్చుకున్నామని క్రెడిట్ కొట్టేశారు. కానీ ఇది ఎన్డీఏ బలానికి చిహ్నమా.. లేక గ్రాఫ్ పడిపోతున్నందునే చేర్చుకోక తప్పలేదనే సంకేతమా మోడీ బలపడుతున్నట్లా.. లేక బలహీనపడుతున్నట్లా?గల్లీలో కుస్తీ.. ఢిల్లీలో దోస్తీ తరహాలో ఈ కూటమి పార్టీల మధ్య ఈక్వేషన్స్ ఉన్నాయి. బీజేపీ లేదా ఎన్డీఏను ఢీకొట్టడానికి తన శక్తి సరిపోదని కాంగ్రెస్‌కు అర్థమైంది.

తొమ్మిదేండ్ల అనుభవమూ దాన్నే రుజువు చేసింది. కేరళలో కాంగ్రెస్, సీపీఎం; పశ్చిమబెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, సీపీఎం; తెలంగాణలో కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు ఉప్పు-నిప్పు. కానీ లోక్‌సభ ఎన్నికల దగ్గరకొచ్చేసరికి ఇవన్నీ మిత్రపక్షాలు లోకల్‌గా ఎన్ని విభేదాలున్నా యాంటీ-బీజేపీ ఫైట్‌లో ఒకే మాటతో ఫ్రెండ్లీ పార్టీలుగా మారిపోయాయి.

# ఆరోగ్యం..ఆనందం కావాలంటే ఆనాటి ఆటలే బెస్ట్








మనవళ్ళు, మనవరాళ్ల ముద్దుముద్దు మాటల్ని చూసి తెగ మురిసిపోతుంటారు అమ్మమ్మలు, తాతయ్యలు. వాళ్లతో ఆడిపాడుతూ మరోసారి బాల్యంలోకి తొంగిచూస్తారు. అడిగిందల్లా కొనిస్తూ, వెరైటీ వంటకాలు తినిపిస్తూ గారాబంగా చూసుకుంటారు. అందుకే సెలవులొస్తే అమ్మమ్మలు, నాన్నమ్మలు దగ్గరికే పరిగెడతారు పిల్లలు. కానీ, ఈమధ్య పిల్లలు స్మార్ట్‌ఫోన్లో పడి గ్రాండ్పేరెంట్స్‌కి టైం ఇవ్వట్లేదు. అలాంటి పిల్లలకి దగ్గరవ్వాలంటే ఈ ఆటలు బెస్ట్ ఆప్షన్. పిల్లలకి ఆటలే ప్రపంచం..అందుకే వాళ్లకి దగ్గరవడానికి అమ్మమ్మలు తాతయ్యలు వాళ్ల ప్రపంచంలోకి దూరాల్సిందే. ఇలా వాళ్లని గేమ్స్‌తో ఎంగేజ్ చేస్తే ఇద్దరి మధ్య బంధం మరింత బలపడటంతో పాటు పిల్లల మానసిక ఆరోగ్యం కూడా బాగుంటుంది. పెద్దలకి కూడా ఎక్సర్సైజ్ అవుతుంది.ఏదైనా ఇంట్రెస్టింగ్గా అనిపిస్తేనే పిల్లలు ఆసక్తి చూపిస్తారు. అందుకే పిల్లలతో ఆటలంటే గ్రాండ్ పేరెంట్స్ రొటీన్కి భిన్నంగా ప్లాన్ చేయాలి. అలాగని బుర్ర బద్దలు కొట్టుకోవాల్సిన పనేం లేదు. ఒకప్పటి మన ట్రెడిషనల్ గేమ్స్ పిల్లలతో ఆడిస్తే చాలు. వామనగుంటలు, చెమ్మ చెక్క, అచ్చెనగిల్లలు, చైన్చైన్, నేలాబండ లాంటి ఆటల్ని పిల్లలకి పరిచయం చేస్తే వాళ్ల చైల్డ్హుడ్ని మెమరబుల్గా మార్చినట్టే.

**వామన గుంటలు :** ఇది ఇద్దరు ఆడే ఆట. పిల్లలకి ఈ ఆట నేర్పడం వల్ల ఐ.క్యూ. లెవల్స్ పెరుగుతాయి. పెద్దలకీ పాత



జ్ఞాపకాలన్నీ కళ్లముందుకొస్తాయి. ఈ ఆట కోసం చాక్పీస్తో నేలపై దీర్ఘ చతురస్రాకారంలో ఒక డబ్బా గీయాలి. ఆ డబ్బాకి అడ్డంగా రెండు వరుసలు చేయాలి. దానికి ఒకవైపు ఏడు , మరో వైపు ఏడు గుంటలు గీయాలి. ఇప్పుడు ఒక్కొక్కరూ 49 చింతపిక్కలు లేదా శెనగలు, సీతాఫలం గింజలు తీసుకోవాలి. ఇద్దరూ ఆ బాక్స్కి చెరోవైపు కూర్చొని వాళ్ల దగ్గరున్న గింజల్ని ఏడుఏడు చొప్పున ఒక్కో బాక్స్లో నింపాలి. ఆ తర్వాత ఆట మొదలుపెట్టే వ్యక్తి తనవైపు డబ్బాల్లో తనకి నచ్చిన గుంటలో గింజలు తీసి మిగిలిన ఒక్కోటి వేస్తూ ఉండాలి. ఆ గింజలన్నీ అయిపోయాక తర్వాత గుంటలో గింజలు తీసి మిగతా వాటిల్లో వేయాలి. అలా రెండోసారి వేస్తున్నప్పుడు ఖాళీ గుంట తగిలితే దాని తర్వాత గుంటలోని గింజలన్నీ తీసుకోవచ్చు. ఇలా ఆడుతూ పోతే చివరిగా ఎవరి దగ్గర ఎక్కువ గింజలు ఉంటే వాళ్లే విన్నర్. వామన గుంటల బోర్డ్ కూడా మార్కెట్లో దొరుకుతుంది.

**చెమ్మ చెక్క :** ఈ ఆట ఆడుతున్నంతసేపు ఉత్సాహం



రెట్టింపవుతుంది పిల్లల్లో. ఇల్లంతా సందడిగా మారుతుంది కూడా. ఇద్దరితో మొదలుపెట్టి ఐదారుగురు వరకు ఈ ఆట ఆడొచ్చు. "చెమ్మచెక్క చారడేసి మొగ్గ. అట్లు పోయంగ. ఆరగించంగ" లాంటి పాటలతో మొదలయ్యే ఈ ఆట పిల్లల ఫిజికల్ యాక్టివిటీని పెంచుతుంది. అలాగే డిఫరెంట్ రైమ్స్ ఆడే ఈ ఆట వల్ల పిల్లల్లో మెమరీ పవర్ కూడా పెరుగుతుంది.

**అచ్చెనగిల్లలు :** ఐదు నున్నటి రాళ్లతో ఆడే ఆట ఇది. దీన్ని



జంటలుగా లేదా సింగిల్గా ఆడొచ్చు. ఒక రాయిని పైకి విసిరి కింద రాళ్లని పట్టుకోవాలి. అలా పట్టుకునేటప్పుడు పైకి విసిరిన రాయిని కూడా కింద పడకుండా పట్టుకోవాలి. మొదట ఒకటి , రెండు, మూడు, నాలుగు పట్టుకోవాలి. చివరి దశలో అరచేతిలో



రాళ్లు పట్టుకుని పైకి విసరాలి. వెంటనే అరచేతిని బోర్లా తిప్పి, చేతి వేళ్లపై వాటిని ఆపాలి. తిరిగి అరచేత్తో పట్టుకోవాలి. ఎవరెన్ని గిల్లలు ఎక్కువగా పట్టుకుంటే వాళ్లే విన్నర్. ఈ ఆటవల్ల పిల్లల్లో కాన్సన్ట్రేషన్ పెరుగుతుంది. డిజిట్స్ కూడా బాగా



గుర్తుపెట్టుకుంటారు.

**నేలాబండ :** ఈ ఆటలో ఎంత ఎక్కువమంది పాల్గొంటే అంత మజా. పంటచెక్కలు వేసి గా ఈ ఆటలో దొంగ ఎవరో డిసైడ్ చేస్తారు. ఆ దొంగని నేల కావాలా? బండ కావాలా? అని అడుగుతారు. దొంగ నేలంటే మిగిలినవాళ్లంతా బండ మీద నిల్చోవాలి. మధ్యమధ్యలో బండపై ఉన్నవాళ్లు దొంగకి ఛాలెంజ్ విసురుతూ నేలపైకి వస్తారు. వాళ్లు తిరిగి బండపైకి వెళ్లేలోగా



దొంగ పట్టుకుంటే- చిక్కిన వాళ్లు దొంగవుతారు.

**చైన్చైన్ :** పిల్లల ఫిజికల్ యాక్టివిటీ పెంచాలంటే గ్రాండ్ పేరెంట్స్ ఈ ఆట కచ్చితంగా ఆడించాల్సిందే. ఈ ఆటని ఎంతమందైనా ఆడొచ్చు. ఈ ఆటలో ఒకరిచేతులు మరొకరు పట్టుకుని వరుసగా నిల్చుంటారు అందరూ. వాళ్లలో ఒకరు ఆ చేతుల లింక్ని విడదీసి బయటకి రావాలి. అలా తమ బలాన్ని అంతా ఉపయోగించి ఆ చేతి లింక్ని తప్పించిన వాళ్లు కింగ్ అవుతారు.

# రోజూ చేసే పనులే వెన్నునొప్పికి కారణాలు..




## - ఈ లక్షణాలు ఉంటే జాగ్రత్త!

మానవ శరీరంలో అత్యంత ముఖ్యమైన, సున్నితమైన భాగంగా వెన్నెముకను చెప్పొచ్చు. వెన్నెముకకు చిన్నపాటి గాయమైనా ప్రాణం విలవిల్లాడుతుంది. అలాగే రోజువారీ పనులపైనా ఈ ప్రభావం కనిపిస్తుంది. అయితే, వెన్నెముక సమస్యలను వెంటనే గుర్తించడం కష్టమే. ప్రాబ్లమ్ వచ్చిన తర్వాత తగ్గించడం అంత సులువు కాదు. అందుకే, మొదటి నుంచి జాగ్రత్తగా వ్యవహరిస్తే వెన్నెముక సమస్యలు రాకుండా కాపాడుకునే అవకాశం ఉంది. మనం ప్రతి రోజూ చేసే పనులే మన వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపిస్తుందనే విషయం చాలా మందికి తెలియదు. ఆ పనులే మెల్లిమెల్లిగా వెన్నును కుంగదీస్తాయి. బరువులు ఎత్తుడంతోపాటు వ్యాయామాలు చేయడమూ వెన్నుముకపై భారాన్ని పెంచుతాయి. ఈ నేపథ్యంలో రోజువారీ పనుల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండటం తప్పనిసరి.

**ఎక్కువగా ఫోన్ వాడుతున్నారా? :** మొబైల్ ఫోన్ వినియోగం వెన్నెముకపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ఎక్కువ సేపు తలను ఒకవైపే ఆన్చడం, మెడను పక్కకు వాల్చి ఫోన్ మాట్లాడటం, అతిగా గేమ్స్ ఆడటం వంటివి వెన్నుకు భారంగా మారతాయి. అందుకే ఫోన్ వాడకాన్ని తగ్గించండి. ముఖ్యంగా పిల్లలను ఫోన్‌కు దూరంగా ఉంచండి. మొబైల్‌తో ఎక్కువ సేపు గడిపితే భవిష్యత్తులో మెడ, వెన్నెముక సమస్యలు తలెత్తే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని గుర్తుంచుకోవాలి.

**హై హీల్స్ వేసుకుంటున్నారా?:** మహిళలు ఎక్కువగా హైహీల్స్ ధరించి నడవడానికి ఇష్టపడతారు. కానీ హైహీల్స్ వేసుకోవడం మంచిది కాదు. చాలా ప్రమాదకరం కూడా.. ఎక్కువ సేపు హైహీల్స్‌పై నడిచేవారికి వెన్ను అమరిక అదుపు తప్పుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీని వల్ల భవిష్యత్తులో వెన్ను సమస్యలు తలెత్తుతాయి. హైహీల్స్‌కు బదులు ఫ్లాట్ చెప్పులు ధరించడమే మంచిది. మామూలు ఎత్తు ఉండే చెప్పులు వేసుకున్నా పెద్దగా ఇబ్బందులు ఉండవు.

**అధిక బరువులు ఎత్తొచ్చా?:** రోజూవారీ కార్యక్రమాల్లో భాగంగా ఒక్కోసారి అధిక బరువులు ఎత్తాల్సి ఉంటుంది. ముఖ్యంగా సంచులు, సూట్‌కేసులు మోస్తున్నప్పుడు ఒక చేత్తో పక్కకి వాలిపోవడం సహజమే. దీని వల్ల వెన్నెముక సమస్యకు దారితీయొచ్చు. వ్యాయమాలు చేసేప్పుడు కూడా ఇష్టానుసారంగా బరువులు ఎత్తొద్దు. ట్రైనర్ సూచనల మేరకే బరువులు ఎత్తాలి. పిల్లల స్కూల్ బ్యాగ్గులు సైతం ఎక్కువ బరువు ఉండకుండా చూసుకోవాలి. పిల్లల శరీర బరువులో 20 శాతం కంటే ఎక్కువ బరువు మోయకూడదు.

**ఎలా నిద్రపోతున్నారు?:** నిద్రలో పడుకొనే భంగిక సక్రమంగా ఉంటే వెన్నెముకకు సౌకర్యంగా ఉంటుంది. లేకపోతే వెన్నెముక అదుపుతప్పుతుంది. పడుకొనే భంగిమ సక్రమంగా లేకపోతే వెన్నెముకపై అదనపు ఒత్తిడి పెరిగి మెడ నొప్పి వస్తుంది. తలగడ ఎత్తు కూడా దీనిపై ఆధారపడి ఉంటుంది. ఎత్తైన తలగడ కాకుండా తక్కువ ఎత్తుతో ఉండే దిండులను వాడటం మంచిది. వీలైతే మోకాళ్ల కింద ఒక తలగడ పెట్టుకుంటే శరీరానికి హాయిగా ఉంటుంది. ఇంటి పనులు చేసేటప్పుడూ చాలా జాగ్రత్తగా ఉండాలి. వెన్నుపై భారం పడకుండా పనులు చేయడాన్ని అలవర్చుకోవాలి.

**ఎక్కువగా కూర్చుంటున్నారా?:** కార్యాలయాల్లో ఎక్కువ సేపు కుర్చీలకు అతుక్కుని ఉండేవారికి కూడా వెన్నెముక సమస్య తప్పదు. తప్పుడు భంగిమలో కూర్చుంటే వెన్నుముక అదుపు తప్పుతుంది. తుంటిపై ఎక్కువ భారం పడుతుంది. ఈ సమస్య రాకూడదంటే.. ప్రతి అరగంటకు ఒకసారి తల, మెడను కిందికి, పైకి, కుడి-ఎడమలకు తిప్పుతూ ఉండాలి. ఎక్కువసేపు కూర్చునేవారికి వారికి.. మెడ, వెనుక కండరాలు, వెన్నెముకపై ఒత్తిడి పెరుగుతుంది. వెన్నుభాగం కుర్చీకి నిటారుగా ఉండాలి. పాదాలు నేలను తాకాలి. ప్రతి అరగంటకు ఒకసారి లేచి అటూ ఇటూ తిరుగుతూ ఉంటే చాలా మంచిది.

**పోషకాహారం తీసుకోండి:**

ఆహారపు అలవాట్లు బాగుంటే ఆరోగ్యం కూడా బాగుంటుంది. అందుకే చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. కాల్షియం, ప్రొటీన్లు ఎక్కువగా ఉండే ఆహారాన్ని తీసుకుంటే చాలా మంచిది. తృణధాన్యాలు, పండ్లు, కూరగాయలు, అవకాడో వంటివి వెన్నుకు చాలా మేలు చేస్తాయి. ఈ లక్షణాలతో బాధపడుతున్నారా?: నడిచేప్పుడు ఇబ్బందిగా ఉండటం, మూత్ర విసర్జన సమస్యలు, కాళ్లు, భుజాలు కదిపేందుకు ఇబ్బంది పడటం, తిమ్మిర్లు రావడం, స్పృహ కోల్పోవడం, తలనొప్పితోపాటు తీవ్రమైన మెడ నొప్పి లాంటితో బాధపడుతున్నారా? అయితే వెంటనే సంబంధింత డాక్టర్లను కలవాలి.

# రేషన్ షాపులను పరిశీలించిన కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లాలోని తూప్రాన్,మెదక్ పట్టణాల్లో రేషన్ షాపులను కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీ ఎల్ శర్మ పరిశీలించారు. అనంతరం మెదక్ కలెక్టర్ ఆఫీస్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రేషన్ షాప్,అంగన్వాడి సెంటర్, హాస్టల్స్, స్కూళ్లలో బియ్యం నాణ్యతను ఇబ్బందులను కేంద్ర విజిలెన్స్ కమిటీ సభ్యులు విజిలెన్స్ కమిటీ సభ్యులు డాక్టర్ ఉపేందర్, జీ ఎల్ శర్మ అడిగి తెలుసుకున్నారు, అలాగే రేషన్ షాపులు సమయపాల పాటించాలని తప్పకుండా కీ రిజిస్టర్ అమలు చేయాలని లబ్ధిదారులకు నాణ్యమైన విజయం సరఫరా చేయాలన్నారు.. ఫోర్ట్ ఫైడ్ ప్రాముఖ్యతను ప్రజలకు తెలిసే విధంగా అవగాహన కల్పించాలన్నారు.. అనంతరం మెదక్ లో %ఎశ్రీం% గోదాంను సందర్శించి బియ్యం నాణ్యతను పరిశీలించారు.. ఈ కార్యక్రమంలో డిఎస్ఓ శ్రీనివాస్, డీఈవో, సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ విజయలక్ష్మి,, జిల్లా మెట్రోలజీ అధికారి, రేషన్ డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఆనంద్ కుమార్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస హియరింగ్ సెంటర్ ప్రారంభోత్సవం



సికింద్రాబాద్ (ప్రశ్న న్యూస్) అత్యధునిక టెక్నాలజీతో శ్రీనివాస హియరింగ్ సెంటర్ గురువారం రోజున సికింద్రాబాద్ తాజ్ మహల్ హెూటల్ దగ్గరలో వాసవి టవర్స్ లో ఆడియోలాజిస్ట్ డాక్టర్ సురేష్ ఘనంగా ప్రారంభోత్సవం చేశారు. బెస్ట్ సౌండ్ టెక్నాలజీ, జర్మనీ కి చెందిన సిగ్న హియరింగ్ ఎయిడ్స్ వారితో పరస్పర ఒప్పందంతో వినికిడి లోపం ఉన్న రోగులకు నాణ్యమైన హియరింగ్ ఎయిడ్స్ ను తక్కువ ధరకే మా క్లినిక్ అందిస్తోందని ఈ అవకాశాన్ని జంటనగరాల వాసులు సద్వినియోగం చేసుకోగలరని కోరుతున్నారు. ఈ క్లినిక్ దాదాపు పది సంవత్సరాల నుండి ప్రజల మన్నల పొంది దిగ్విజయంగా నడుస్తోంది. బెస్ట్ ఆర్థరైజ్డ్ క్లినిక్ పేరు సంపాందించింది.

## గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరు



మంథని, (ప్రశ్న న్యూస్ ) గురుకులాలను సద్వినియోగం చేసుకోగలరని ప్రిన్సిపాల్ వెంకటరామిరెడ్డి కోరారు. గురువారం పాత్రికేయులకు తెలిపిన ఓ ప్రకటనలో ఆయన వివరిస్తూ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల/కళాశాల (బాలురు) మంథని యందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో బైపిసి విభాగంలో గల 17 ఖాళీ సీట్ల ప్రవేశాల కొరకు 2022-23 వ సంవత్సరంలో పదో తరగతి ( సప్లమెంటరీ విద్యార్థులు కూడా) ఉత్తీర్ణులైన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎస్సీ 10, బీసీ 2, ఎస్టీ 2, ఓసి 1, మైనార్టీ 1,ఎస్సి సి 1,సీట్లు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు. అర్హత గల విద్యార్థులు కళాశాల పని వేళలో ( ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు) ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు చేసుకోగలరని ప్రిన్సిపాల్ వెంకట్రామిరెడ్డి సూచించారు. వివరాల కొరకు 8099813990 నెంబర్ లో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి



మంథని( ప్రశ్న న్యూస్ )తెలుగుదేశం పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి మాదాడి శ్రీనివాస్ రెడ్డి గారి ఆదేశాల మేరకు గురు వారం మంథని నియోజకవర్గంలోని గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని గత 15 రోజులుగా కార్మికులు ప్రభుత్వం పట్టించుకో కపోవడం బధాకరమని తెలుగుదేశం పార్టీ పెద్దపెల్లి పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ మెండే రాజయ్య అన్నారు. గ్రామీణ వ్యవస్థలో పనిచేస్తున్నటువంటి గ్రామపంచాయతీ సిబ్బంది సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను కనీస వేతనం అమలు చేయడం పిఎఫ్, ఇఎస్ఐ అమలు చేయక పోవడం దుర్మార్గం అని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం స్పందించాలని డిమాండ్ చేసారు. సమ్మెలో కోరుతున్న న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న జిపి కార్మికుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం సానుకూలాగా వ్యవహరించి వీరి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వీరి యొక్క సమ్మెకు తెలుగుదేశం పార్టీ అండగా ఉండి ప్రభుత్వం దిగచ్చేవరకు సమ్మెను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు మాదవెన ఓదెలు, యువత నాయకులు బడుగు మహేష్ తో పాటు జిపి కార్మికులు పాల్గొన్నారు.

## బాలికల కళాశాల స్థలాన్ని పరిశీలించిన పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ.!!



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ )మెదక్ పట్టణంలో నూతనంగా నిర్మించిన బాలిక జూనియర్ కళాశాల లోతట్టు ప్రాంతంలో నిర్మించడం వల్ల కొద్దిపాటి వర్షానికి రోడ్డు మొత్తం పూర్తిగా చిత్తడిగా మారి కళాశాల ప్రాంగణం చుట్టుముట్టు నీళ్లు నిండుతున్నవి.

లోపలికి వెళ్లాలి అంటే మోకాలు వరకు నీరు నిండి కళాశాల లోనికి రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతుంది.కళాశాల ఈ ప్రాంగణంలో కట్టడం మొదలుపెట్టినప్పుడే ఇది అనువైన ప్రాంతం కాదు అని వర్షం పడితే నీరు ఆగుతుందని పిసిసి అధికార ప్రతినిధి మ్యాడం బాలకృష్ణ అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్న పెడచెవిన పెట్టి ఇక్కడే కట్టడం జరిగిందని ఆరోపించారు.మెదక్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్నానని చెప్పిన ఎమ్మెల్యే మీరు చేస్తున్నది విధ్వంసకర అభివృద్ధి ఇది అని ఎద్దేవా చేశారు. ఈ రోజు ఒకసారి మెదక్ పట్టణం పూర్తిగా తిరిగి చూస్తే మీరు చేసిన అభివృద్ధి అర్థమవుతుందని మ్యాడమ్ బాలకృష్ణ తెలియజేసారు.ఈ కళాశాల సందర్శన కు మ్యాడం బాలకృష్ణ తో అక్బర్, సల్మాన్, నవీన్, జాకీర్ మహేందర్, గణేష్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న

### ఎమ్మెల్యే మదన్ రెడ్డి మహిళ కమిషన్ చైర్ పర్సన్ సునీత లక్ష్మారెడ్డి



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండలం బిఆర్ఎస్ యువజన అధ్యక్షుడు సంతోష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన మండల బిఆర్ఎస్ నాయకులు ఈ జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న నర్సాపూర్ శాసనసభ్యులు చిలుముల మదన్ రెడ్డి రాష్ట్ర మహిళ కమిషన్ చైర్పర్సన్ వాకిటి సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొల్చారం మండలం యువజన అధ్యక్షుడు సంతోష్ రావు జన్మదిన వేడుకలు ఇంత ఘనంగా నిర్వహించిన కొల్చారం మండలం బిఆర్ఎస్ నాయకులకు అభినందనలు తెలిపారు ఇలాగే నుండి నూరేళ్లు హాయిగా సుఖసంతోషాలతో ఇలాగే జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారు మండల యువజన అధ్యక్షుడు సంతోష్ రావు ని దీవించారు మరియు కొల్చారం మండలం 21 గ్రామాల యువజన నాయకులకు క్రికెట్ కిట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల చైర్మన్ చంద్ర గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు అశోక్ గౌడ్ , జిల్లా కో ఆప్షన్ సభ్యులు మన్సూర్ , ఆత్మ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, శివంపేట జడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా కొల్చారం జడ్పిటిసి ముత్యం గారి మేఘమాల సంతోష్ కుమార్ , ఎంపీపీ మంజుల కాశీనాథ్, వైస్ ఎంపీపీ మల్లారెడ్డి, గౌడ్ సంగం మండల అధ్యక్షుడు గజిని వెంకట్ గౌడ్, మాజీ సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కోమ్మల యాదగౌడ్,కొల్చారం మండలం ఆయా గ్రామ సర్పంచులు ఎంపిటీసీలు బిఆర్ఎస్ మండల విద్యార్థి విభాగ అధ్యక్షులు కొమ్ముల సురేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు శ్రీకాంత్, ఆత్మ కమిటీ డైరెక్టర్ దొడ్ల ఆంజనేయులు,సొసైటీ డైరెక్టర్ సోమ నర్సింలు , కొల్చారం మండల బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్చార్జ్ రవీందర్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన బట్టల షాప్ ను ప్రారంభించిన ఎంపీపీ మంజుల కాశీనాథ్



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన చాకలి సాయి నూతన బట్టల షాపు చౌరస్తా లో గురువారం నాడు లాంఛనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు

ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి యువత తన స్వయం శక్తితో కష్టపడి మరెన్నో ఉన్నత శిఖరానికి ఎదగాలని వారు తెలిపారు కొల్చారం మండల పరిధిలోని అన్ని గ్రామాల యువకులకు ఇదొక చక్కటి అవకాశం అని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తెలిపారు తదుపరి బట్టల షాపు యజమానిని చాకలి సాయిని శాలువతో ఘనంగా సత్కరించిన ఎంపీపీ ఈ కార్యక్రమానికి పోతన శెట్టిపల్లి గ్రామ సర్పంచ్ గడ్డమీది నాగరాణి నర్సింలు , ఎంపీటీసీ భాగ్యలక్ష్మి సిద్ధిరాములు ఏడుపాయల మాజీ డైరెక్టర్ గౌరీ శంకర్ , మాజీ ఎంపిటిసి యాదయ్య, అయ్యప్ప ఎంట్రీ ప్రైజెస్ ప్రోపరేటర్ ఎనగండ్ల ప్రవీణ్ రెడ్డి కిష్టాపురం వార్డ్ మెంబర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కిషన్‌రెడ్డి అరెస్టుకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డిని గురువారం పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ నిజాంపేట్ కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు ఆకుల సతీష్ ఆధ్వర్యంలో బాచుపల్లి రాజీవ్‌గాంధీ నగర్‌లో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం నిర్వహించతలపెట్టిన కార్యక్రమాలను అడ్డుకుని పోలీసులు బీజేపీ నాయకులను ఎక్కడికక్కడ అక్రమంగా అరెస్టులు చేయడం దారుణమని, ఇది సీఎం కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమన్నారు. ప్రజా సమస్యలపై పోరాడుతుంటే ఈ విధంగా అక్రమ అరెస్టులతో రాష్ట్రంలో దుర్మార్గ పాలనను కొనసాగిస్తున్నారని, వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఖచ్చితంగా తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ నేపథ్యంలో గురువారం ఉదయమే స్థానిక బీజేపీ నాయకులను బాచుపల్లి పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించి, అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎం.సీ ప్రధాన కార్యదర్శి నరేంద్ర చౌదరి, కృష్ణ, సోషల్ మీడియా కో కన్వీనర్ ఉదయ్, సెక్రటరీ శేషారావు, కిసాన్ మోర్చ అధ్యక్షులు ప్రసాద్ రాజు, బీజేవైఎం అధ్యక్షులు సాయి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులు హనుమయ్య ఇతర బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## నీట మునిగిన 163 వ నేషనల్ హైవే అంతర్రాష్ట్ర రాకపోకలకు అంతరాయం








వాజేడు (ప్రశ్న న్యూస్ ) ములుగు జిల్లా వాజేడు మండలంలోని గోదావరి అంతకంత పెరుగుతుండడంతో ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని చత్తీస్గడ్ సరిహద్దు ప్రాంతమైన టేకులగూడెం గ్రామం వద్ద 163 వ జాతీయ రహదారి పైకి గోదావరి వరద నీరు చేరడంతో జాతీయ రహదారి నీట మునిగి అంతర్రాష్ట్ర రాకపోగాలకు అంతరాయం కలిగింది. ఈ జాతీయ రహదారి గుండా ముంబాయి భూపాలపట్నం బీజాపూర్ చతిస్గడ్ మహారాష్ట్ర తదితర ప్రాంతాలకు వాహనాల ద్వారా ప్రయాణికులు ప్రయాణం సాగిస్తూ ఉంటారు ఈ అంతర్రాష్ట్ర రహదారి గోదారి వరద మంపునకు గురి కావడంతో అటువైపుగా వెళ్లే వాహనాలు నిలిచిపోయి రవాణా సౌకర్యం స్తంభించింది కొంతమంది ప్రయాణికులు మోకాళ్ళ లోతు నీటిలో నడిచి వెళుతూ తమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్నారు గత ఏడాది కూడా పలుమార్లు ఈ జాతీయ రహదారి నీట మునిగి అంతర్ రాష్ట్ర ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నప్పటికీ ఈ సమస్యను అధిగమించేందుకు అధికారులు ప్రయత్నం చేయకపోవడం దురదృష్టకరంగా భావిస్తున్నారు అధికారుల అలసత్వం వలన ఈ ఏడాది కూడా ప్రయాణికులకు గోదావరి ముంపు కష్టాలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బంద్

### మద్దతు ఇచ్చిన వ్యాపారస్తులు బంద్ విజయవంతం



పెద్దపల్లి (ప్రశ్న న్యూస్ ) అస్తవ్యస్తమైన కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ రోడ్లు డ్రైనజీ వ్యవస్థ లను సుందరంగా తీర్చి దిద్దాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో బంద్ నిర్వహించడం జరిగింది ఈ బంద్ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దయెత్తున లక్ష్మి నగర్లో పాలక పక్షానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మార్కెట్ ఏరియా మొత్తం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పెద్దపెల్లి జిల్లా అద్యక్షులు రాజ్ ఠాగూర్ మకా?న్ సింగ్ మాట్లాడుతూ గడిచిన సంవత్సర కాలంగా కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ రోడ్లు అధ్వాన్నంగా తయారైనాయాని వీటిని సుందరంగా తీర్చి దిద్దాలని ఎన్నోసార్లు విన్నవించినా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు కౌన్సిల్ లో ఎన్ని సార్లు మొర పెట్టుకున్నా పాలక పక్షానికి ఎలాంటి శ్రద్ద లేకపోవడం పై పెచ్చు కమిషన్ ల కోసం ఎమ్మెల్యే మేయర్లు తాత్సారం చేస్తూ వచ్చారని ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేస్తూ కళ్యాణ్ నగర్ లక్ష్మి నగర్ వ్యాపారస్తుల తో వారి సహకారం తో ధర్నా కార్యక్రమం నిర్వహించి బంద్ కు పిలుపు ఇవ్వగానే పాలక పక్షం దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టీ రోడ్లు వేస్తున్నట్టు ప్రకటించి కొబ్బరికాయలు కొట్టి పని ప్రారంభిస్తున్నట్లు నమ్మబలికి బంద్ కు.

సహకరించవద్దని వ్యాపారులను స్వయంగా ఎమ్మెల్యే మేయర్ కార్పొరేటర్లు తప్పు తోవ పట్టించినా వ్యాపారులు లెక్క చేయకుండా కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న బంద్ సంపూర్ణ మద్దతు తేలిన వ్యాపారులకు ధన్యవాదాలు తెలియజేశారు రామగుండం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మహంకాళి స్వామి ముస్తఫా గ్లాడం విజయా నందు పెద్దెళ్ళి ప్రకాష్ నాగునురి రాజు బీసీ సేల్ ఆద్యక్షులు గట్ల రమేష్ ఏ సి సేల్ అద్యక్షులు యుగెందర్ యూత్ కాంగ్రెస్ అద్యక్షులు నాజిమొద్దీన్ సోషల్ మీడియా ఇంచార్జ్ దులికట్ట సతీశ్ బీసీ సెల్ జిల్లా అద్యక్షులు పెండ్యాల మహేష్ చుక్కల శ్రీనివాస్ తిప్పరపు శ్రీను గద్దం శేకర్ మారెల్లి రాజిరెడ్డి గుండెతి రాజేష్ అడెపు దశరదం కీర్తి నాగరాజు దాసరి విజయ్ ఉదయ్ రాజ్ ఇదునురి హరి ప్రసాద్ అప్పాసి శ్రీను అసిఫ్ పాష మేకల పోశం యాడ వెంకట రమణ అడపా సాయి కిరణ్ స్వప్న పంజా శ్రీను తిరుపతి రెడ్డి సది రమేష్ మారెంగుల రమేష్ సొల్లు రామస్వామి జక్కుల రాజేందర్ గనేష్ కుమారస్వామి కిరణ్ అశ్రఫ్ శంకర్ ఆకుల అరుణ్ వ్యాపారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీజేపీ శ్రేణులను అక్రమంగా హౌజ్ అరెస్టులు చేయడం అప్రజాస్వామ్యం: కక్కిరేణి చేతన



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన డబుల్ బెడ్రూం ఇండ్ల హామీ లను తుంగలో తొక్కుతూ తెలంగాణ ప్రజలను మభ్యపెడుతూ మరోసారి గద్దెనెక్కాలని చూస్తున్న ముఖ్యమంత్రి తీరుకు నిరసనగా రాష్ట్ర బీజేపీ చేపట్టిన డబుల్ బెడ్రూం ఇండ్లపై బీజేపీ పోరుబాట నిరసన కార్యక్రమాన్ని భగ్నం చేసేందుకుగానూ బీజేపీ శ్రేణులను ముందస్తు హౌజ్ అరెస్టులు చేస్తున్నక్రమంలో భాగంగా హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ ని ముందస్తు హౌజ్ అరెస్ట్ చేసిన ఉప్పల్ పోలీసులు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేని ప్రభుత్వం ప్రజలను కల్లబొల్లి మాటలతో మభ్య పెట్టాలని రోజుకో మాట మాట్లాడే ప్రభుత్వ పెద్దలు ఇచ్చిన మాట నిలబెట్టుకోరా అని ప్రశ్నించారు.

# ఉప్పల్ ఎమ్మెల్యే భేతి ని కలిసిన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసిన ఉప్పల్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ శ్రీనివాసులు ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ ఏసిపి వెంకటరమణ పాల్గొన్నారు.

# వర్షాకాలంలో అందరం జాగ్రత్తలు పాటిద్దాం :గడ్డం సాయికిరణ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ప్రభుత్వం పాఠశాల కు సెలవు ప్రకటించడం జరిగిందని వర్షాలు పడేటప్పుడు అందరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలని టి ఆర్ వై ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు గడ్డం సాయికిరణ్ అన్నారు.పిల్లలు ఆటలాడుకునేటప్పుడు కరెంటు స్తంభాల దగ్గరికి వెళ్ళవద్దని పిల్లలకు తల్లిదండ్రులు సూచించాలని అలాగే శిథిలా వ్యవస్థలో ఉన్నటువంటి ఇళ్లలో ఎవరు ఉండకూడదని ఈ తుఫాను వల్ల ఇల్లు కూలిపోయే ప్రమాదం ఉంటుంది కాబట్టి అత్యవసరం ఉంటే మాత్రమే బయటికి రావాలని అంటువ్యాధులు ప్రబలకుండా ఇంటిని పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, కరెంటు స్తంభాలను, కరెంటు వైర్లను తాకొద్దని ఇంటి పరిసరాలతో పాటు మురుగునీరు నిల్వ లేకుండా చూసుకోవాలని విష జ్వరాల సోకే ప్రమాదం ఉంది కాబట్టి ఈ తుఫాను వాతావరణంలో ఉప్పల్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్యంగా జీవిద్దాం, ఆరోగ్యమే మహాభాగ్యం, ఏదైనా సమస్యలు ఉంటే టి ఆర్ వై ఎఫ్ సభ్యులకు తెలియ చేయవలసింది గా సమస్యలు ఏమైనా ఉంటే పరిష్కరించుకుందామని అందరూ జాగ్రత్తగా ఉండాలని ఉప్పల్ నియోజకవర్గం ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మరో 48గంటలు వర్షాలు : సీఎస్ శాంతికుమారి

## ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలు సిద్ధం



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 48గంటల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న 48గంటల్లో కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అన్నిశాఖ అధికారులతో పాటు జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో సహాయం కోసం ఎన్‌డీఆర్‌ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు చెప్పారు. వరంగల్, ములుగు, కొత్తగూడెంలో ఎన్‌డీఆర్‌ఎప్ బృందాలు సిద్ధంగా ఉన్నామన్నారు. హైదరాబాద్‌లోనూ 40 మంది సిబ్బందితో బృందం సిద్ధంగా ఉందన్నారు. గ్రేటర్ 426 హైదరాబాద్‌లో మాన్‌సూర్ ఎమర్జెన్సీ బృందాలు సిద్ధంగా ఉన్నాయని అలాగే 157 స్టాటిక్ టీమ్‌లను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. నీటి నిల్వ ఉండే 339 ప్రాంతాల వద్ద ప్రత్యేక సిబ్బందిని మోహరించామని, ఇప్పటి వరకు చెరువులు, కుంటలకు ఎలాంటి ఇబ్బందులు జరుగలేదని పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, అన్ని మంచినీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేపట్టాలన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా అత్యుత్తమ సేవలందించారు

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ - ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పటిష్ట చర్యలు**

**- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ ల ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి**



**పెద్దపల్లి** జిల్లా సమగ్రాభివృద్ధి దిశగా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లు అత్యుత్తమ సేవలనందించారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. రాష్ట్రంలో నిర్వహించిన ఐఎఎస్ అధికారుల బదిలీ నేపథ్యంలో టీ.ఎస్. ఫుడ్స్ ఎం.డిగా బదిలిపై వెళ్తున కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, బదిలీ అవుతున్న అదనపు కలెక్టర్ లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్ లకు జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గా డాక్టర్ ఎస్. సంగీత సత్యనారా యణ గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేసారని, రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోలు, పకడ్బందీగా ఆర్‌డఆర్ సమస్యలు పరిష్కారంలో కలెక్టర్ కృషి, నాయకత్వం ఉన్నాయని మంత్రి ప్రశంసించారు. ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయి లో అర్హులకు అందే విధంగా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో సాధించి కలెక్టర్ కృషి చేసారని అన్నారు. ప్రజలలో సైతం మంచి పేరు సాధించుకోవడంలో కలెక్టర్ సఫలీకృతులయ్యారని, పెద్దపల్లి జిల్లాను అన్ని రంగాలలో ఆదర్శంగా తీర్చిదిద్దడంలో విశిష్ట కృషి చేసారని మంత్రి అన్నారు. జిల్లాలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు స్నేహపూర్వక వాతావరణం లో మంచి బృందంగా ఏర్పడి ప్రజల సమస్యలు పరిష్కారంలో చిత్తశుద్ధితో పనిచేశారని, ఒకేసారి కలెక్టర్, అదనపు కలెక్టర్లు బదిలీ కావడం జిల్లాకు లోటు ఏర్పడుతుందని, జిల్లా ప్రజలలో మంచి ముద్ర వేసే విధంగా విశేష కృషి చేశారని మంత్రి తెలిపారు. ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రభుత్వం మనకు కల్పించిందని, జిల్లాలో ఏర్పడే ప్రతి సమస్యకు మొదటిగా కలెక్టర్ కు సీఎం వద్ద నుంచి ఫోన్ కాల్ వస్తాయని, జిల్లాకు తల్లిదండ్రిగా ఉండాల్సిన బాధ్యత కలెక్టర్ కు ఉంటుందని, ఆ ఉన్నత స్థాయిలో ఉన్న అధికారులు ప్రజలకు సేవా దృక్పథంతో పనిచేయాలని మంత్రి తెలిపారు. జిల్లాలో పనిచేసే అధికారులు ప్రభుత్వ సిబ్బంది సైతం ప్రజలకు మేలు చేసే దిశగా అందుబాటులో ఉన్న చట్టాలను వినియోగించాలని మంత్రి పేర్కొన్నారు. టి.ఎస్ ఫూడ్స్ ఎండి గా సైతం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ తన ప్రతిభను చూపించి అక్కడి సవాళ్లను అధిగమిస్తు మంచి పాలన అందించాలని, ఎస్.సంగీత సత్యనారాయణ ప్రారంభించిన మంచి కార్యక్రమాలు కొనసాగిస్తు, అవసరమైన మేరకు నూతన కార్యక్రమాలను సైతం ప్రారంభిస్తు పెద్దపల్లిని మరింత అభివృద్ధి చేసే బాధ్యతను నూతన జిల్లా కలెక్టర్ సమర్ధవంతంగా నిర్వహించా లని ఆశిస్తున్నానని, జిల్లా అధికారులు పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు. జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ ప్రభుత్వ నిబంధనలు తూచ తప్పకుండా పాటిస్తూ పకడ్బందీగా ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేసారని అన్నారు. జిల్లా కలెక్టర్ చేసిన కృషి ఫలితంగా చాలా రంగాలలో పెద్దపల్లి మంచి ఫలితాలు సాధించిందని, భవిష్యత్తులో సైతం వారు ప్రజలకు మరింత సేవ చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. మంథని సింగరేణి ప్రభావిత గ్రామాలలో గత 15 సంవత్సరా లుగా పెండింగ్ లో ఉన్న సమస్యలను అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ చాకచక్యంగా , ప్రజలకు ఉపయోగపడే విధంగా ప్రభుత్వ మార్గదర్శకాలను వినియోగించి సమస్యలు పరిష్కరించారని, దానికీ మంథని ప్రజలు తరపున కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరిని ఓపికతో కలుస్తు చిరునవ్వు తో అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ సమస్యలు తెలుసుకొని వారికి భరోసా కల్పించార ని తెలిపారు. అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలో అద్భుత ప్రగతి సాధించారని, గ్రామీణ అభివృద్ధిలో స్థానిక సంస్థల అభివృద్ధి, పట్టణాలలో కల్పిస్తున్న మౌళిక సదుపాయాలలో స్థానిక సంస్థలు కలెక్టర్ కుమార్ దీపక్ తన మార్క్ చూపించారని అన్నారు. సర్పంచ్ లు, ప్రభుత్వ అధికారులు సమన్వయం చేస్తూ నూతన గ్రామ పంచాయతీ చట్టం కట్టుదిట్టంగా అమలు చేస్తూ గ్రామాభివృద్ధికి కృషి చేశారని అన్నారు. జిల్లా నూతన కలెక్టర్ గా ముజమమ్మిల్ ఖాన్ సిద్ధిపేటలో పని చేసి వచ్చారని, ఆయన తండ్రి ఏకే ఖాన్ హైదరాబాదులో పోలిస్ అధికారిగా ఉన్నత సేవలు అందించారని, వారి సారథ్యంలో పెద్దపల్లి జిల్లాలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందుతాయని ఆకాంక్షించారు.

పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో గత రెండున్నర సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు క్షేత్రస్థాయిలో ప్రతి అర్హుడుకు అందే విధంగా అద్భుతంగా కృషి చేశారని అన్నారు. జిల్లాలో పేదలకు ఇంటి స్థలాల పంపిణీ కోసం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ ప్రత్యేక చొరవ తీసుకొని అర్హులైన పేదలకు పట్టాలను పంపిణీ చేశారని అన్నారు. ధరణి భూ సమస్యల పరిష్కా రానికి అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ చిత్తశుద్ధి తో కృషి చేశారని, జిల్లాలో వేల సంఖ్యలో ధరణి సమస్యలను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. విధుల్లో చేరిన నూతన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ జిల్లాలో రెండున్నర సంవత్సరాలుగా డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ విశేషమైన సేవలు అందించారని అన్నారు. భవిష్యత్తులో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధుల సహకారంతో పెద్దపల్లి జిల్లా మరింత అభివృద్ధి సాధించే దిశగా తాను కృషి చేస్తానని కలెక్టర్ అన్నారు.×అందరి సహకారంతో జిల్లా అభివృద్ధి:ప్రభుత్వ కార్యక్రమాలను, సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేస్తూ పెద్దపల్లి జిల్లా మంచి పేరు సాధించడంలో స్థానిక ప్రజాప్రతినిధులు అధికారులు కృషి ఎంతగానో ఉందని కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు. జిల్లాలో విధులు నిర్వహించడం తనకు చాలా సంతృప్తిని అందించిందని కలెక్టర్ అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో అధికారులు చాలా కృషి చేసారని అన్నారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి, వ్యవసాయ శాఖలో ఆయిల్ పామ్ సాగు, రైతు బంధు, రైతు బీమా అమలు, రైతు వేదికల నిర్మాణం, వరదలసమయంలో లోతట్టు ప్రాంతాల వారిని తరలింపు వంటి అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయడం జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో అద్భుతమైన అధికార బృందం ఉందని అన్నారు. జిల్లా తనకు ఎప్పుడు ప్రత్యేకంగా నిలుస్తుందని, రెండున్నరేళ్ల సమయంలో తనకు పూర్తి స్థాయిలో సహకరించి న గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గల అధికారులు, ప్రభుత్వ సిబ్బంది సహకారం అందించా రని, మంత్రి దగ్గరి నుంచి సర్పంచ్, వార్డు మెంబర్ల వరకు సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ యంత్రాంగం లో వచ్చే చిన్న చిన్న పొరపాట్లు, లోటుపాట్లను చూపిస్తు సరిదిద్దుకునేందుకు సహకరించిన పాత్రికేయులకు జిల్లా కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు. అదనపు కలెక్టర్ వి.లక్ష్మినారాయణ మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లాలో పెద్దమనస్సు కల్గిన ప్రజలు లభించాలని అన్నారు. వేతనంతో ప్రజలకు సేవ చేసే అవకాశం ప్రభుత్వ ఉద్యోగులకు లభించిందని, దానిని పూర్తిస్థాయిలో సద్వినియో గం చేసుకోవాలని, మన దరఖాస్తు ఎలా పరిష్కా రం కావాలని కోరుకుంటామో, ఆ దృక్పథం తో మనకు వచ్చే దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం మన వద్ద లేని పక్షంలో ఎక్కడ పరిష్కారం లభిస్తుందో సలహా ఇవ్వాలని, సమాజంలో ప్రభావం చూపని వ్యక్తులకు సహాయం చేస్తే పేద ప్రజలు మనల్ని గుండెలో పెట్టుకుంటారని అన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, అదనపు కలెక్టర్ లు వి.లక్ష్మినారాయణ, కుమార్ దీపక్ లకు జడ్పీ చైర్మన్, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల ప్రతినిధులు, పాత్రికేయులు, అధికారు లు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ

# జలదిగ్బంధనంలో గంటి పెదపూడి లంక

**కోనసీమ జిల్లా** పి గన్నవరం మండలం గంటి పెదపూడి లంక జలదిగ్బంధనంలో వుంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పి.గన్నవరం మండలం గంటి పెదపూడిలంక వద్ద నదీపాయలో వరద ఉధృతికి తాత్కాలిక రహదారి కొట్టుకుపోయింది. దింతో నాలుగు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గంటి పెదపూడి, బూరుగులంక, అరిగెలవారి పాలెం, పెదలంక గ్రామాలకు నాటు పడవలపై ప్రయాణాలు చేస్తున్నారు.

**ముందస్తు చర్యలు లేవు** అధికారులు ఇప్పటివరకు వరదలపై ఎలాంటి సమీక్ష సమావేశం నిర్వహింలేదు. వరద మరింత పెరిగితే కోనసీమలోని కనకాయలంక, అయినవిల్లి ఎదురు బిడియం కాజ్ వేల పైకి వరద నీరు చేరనుంది. ఇప్పటికే భద్రాచలం వద్ద గోదావరిపై మొదటి ప్రమాధ హెచ్చరిక జారీ చేశారు.

# విఆర్ఏల ధర్నా

**ఏలూరు** తమసమస్యల పరిష్కరించా లంటూ పెదవేగి మండల పరిధిలో విధులు నిర్వహిస్తున్న వి ఆర్ ఏ లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. పోరాడితే పోయేదేముంది బానిస సంకెళ్లు తప్ప అనే నానుడి నుండి పోరాటం ద్వారానే ప్రభుత్వానికి తమ సమస్యలు తెలియజేసి పరిష్కరించుకునే దిశగా మా ఈ నేటి ఉద్యమమని ఏలూరు జిల్లా వి ఆర్ ఏ ల సంఘ ట్రెజరర్ టి గంగాధర్. పెదవేగి మండల వి ఆర్ ఏ ల సంఘ అధ్యక్షులు పి రామకృష్ణ.ఆర్ వెంకటేశ్వరరావు.ఎం సుబ్బారావు తెలిపారు.వి ఆర్ ఏ ల పే స్కెల్ అమలు చేయాలని.వి ఆర్ ఏ ల కనీస వేతనం 26000 ఇవ్వాలని డిమాండ్ చేశారు.నామిని వి ఆర్ ఏ లు గా విధులు నిర్వహిస్తున్న వి ఆర్ ఏ లను క్రమబద్దీకరించాలని కోరారు.రెవిన్యూ శాఖలో ఖాళీగా ఉన్న అటెండర్.వాచ్ మెన్ .డ్రైవర్.వంటి పోస్ట్ లను అర్హత ఉన్న వి ఆర్ ఏ ల తో భర్తీ చేయాలని .వి ఆర్ ఏ లకు డి ఏ తో కూడిన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్ ఎన్ నాగరాజుకు అందజేశారు

# డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో మోసం చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వం......



**కమాన్ పూర్** డబుల్ బెడ్ రూమ్ ల పేరుతో టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోందని బిజెపి సీనియర్ నాయకులు మెల్మూరి శ్రీనివాస్ రామగిరి మండలం బేగంపేట గ్రామానికి సందర్శించిన బిజెపి నాయకులు రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి పిలుపుమేరకు మరియు చందుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం సందర్శించడం జరిగింది. బేగంపేట గ్రామంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కడతామని గత కొన్ని సంవత్సరాల కింద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూమి పూజ చేసింది తర్వాత మర్చిపోయింది రామగిరి మండలం బేగంపేట గ్రామంలో పేద ప్రజల కోసం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కడతామని టిఆర్ఎస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ ఉంది అన్నారు రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రాగానే పేద ప్రజలకు ఇల్లు కట్టిస్తామని అన్నారు మరియు తెలంగాణ ప్రభుత్వం దళితులకు మూడెకరాల భూమి అని కూడా చెప్పి ఇప్పటివరకు ఒక ఎకరా కూడా ఇవ్వని ప్రాంతం మంతిని ప్రాంతం రాబోయే రోజుల్లో మంతిని నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ జెండాను ఎగరవేస్తాం రాష్ట్రంలో కూడా కేంద్రంలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుంది అవినీతి లేని పాలన పేద ప్రజలకు అందవలసిన పథకాలు కూడా సక్రమంగా అందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో రామగిరి మండల బిజెపి నాయకులు జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మొలుమూరి శ్రీనివాస్ బేగంపేట గ్రామ అధ్యక్షులు బిజెపి ఊదరి కొమరయ్య బిజెపి మండల నాయకులు తీగల శ్రీధర్ యువమోర్చా నాయకులు రేణిగుంట్ల విజయ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాన్ని సందర్శించిన వారిలో ఉన్నారు.

# ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల పోరాటానికి బీఎస్పీ మద్దతు

**- రామగుండం నియోజకవర్గ ఇన్చార్జి గోలివాడ ప్రసన్న కుమార్**

**కమాన్ పూర్** రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ లోనిఎన్టీపీసీ పవర్ ప్లాంట్ లో కాంట్రాక్ట్ కార్మికులు గత రెండు నెలలుగా చేస్తున్న పోరాటానికి బీఎస్పీ పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గురువారం మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ కాంట్రాక్ట్ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ " ఎన్టీపీసీ పవర్ ప్లాంటు లో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని, కేంద్ర ప్రభుత్వం, ఎన్టీపీసీ యాజమాన్యం కార్మిక లోకాన్ని అణగదొక్కుతున్నారని, బయట ప్రపంచంలో అన్ని నిత్యావసర వస్తువుల రేట్లు పెరిగినట్లు కాంట్రాక్ట్ కార్మికుల జీతాలు పెరగడం లేదని, ప్రాణాలు అందరివి సమానమని కాంట్రాక్ట్ కార్మికులకు, పర్మనెంట్ కార్మికులకు, అధికారులకు అందరి ప్రాణాలు సమానమని, అందరూ ప్లాంటు ఉన్నతి కొరకే పనిచేస్తున్నా, కాంట్రాక్ట్ కార్మికులకు మాత్రం ఎన్టీపీసీ యాజమాన్యం వివక్ష చూపెడుతున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే అది ముమ్మాటికి ఎన్టీపీసీ యాజమాన్యానిదే భాద్యత అని, వారి వైద్య ఖర్చుల భాద్యత యాజమాన్యమే తీసుకోవాలని, అందరికి సమానమైన వైద్య సదుపాయాలు అందించాలని, ఎవరైనా పనిలో ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి అండగా నిలవాల్సిన భాద్యత ఎన్టీపీసీ యాజమాన్యంపై ఉన్నదని, వారికి కనీసం 50 లక్షల రూపాయలు నష్టపరిహారం చెల్లించి, కార్మిక కుటుంబంలోని సభ్యులకు ఒకరికి పర్మనెంట్ ఉద్యోగం ఇవ్వాలని, ఎన్టీపీసీ యాజమాన్యానికి తొత్తులుగా పనిచేస్తూ, కాంట్రాక్ట్ కార్మికులను బెదిరిస్తూ, వేదిస్తున్న సూపర్ వైజర్ లకు, కాంట్రాక్టర్ లకు బీఎస్పీ పార్టీ తరపున హెచ్చరించడం జరిగింది. కాంట్రాక్ట్ కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తే వారి ఇంటి ముందు చావు డబ్బులు మోగించి, వారికి సరైన బుద్ధి చెబుతామని, కాంట్రాక్ట్ కార్మికులు ఎన్టీపీసీ యాజమాన్యాన్ని డిమాండ్ చేస్తున్న ప్రతి విషయం మీద సానుకూలంగా స్పందించి, సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించాలని, లేని పక్షంలో వారి పోరాటం ఉధృతం చేసి, అగ్ని వాయువుగా తోడవుతామని, ఎన్టీపీసీ ప్లాంటు స్తంభింపచేస్తామని, ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పోరాటానికి బీఎస్పీ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని" అన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈ.రాయనర్సు, నియోజకవర్గ అధ్యక్షులు కాసిపేట స్వామి, కార్మిక విభాగం నాయకులు సిరికొండ సది, అంతడపుల రాజేందర్, రాచర్ల రాజ్ కుమార్, లతో పాటు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు చిలుక శంకర్, ఇజ్జగిరి భూమయ్య, లక్ష్మారెడ్డి,కంది చంద్రయ్య, చింతల సత్యం, టీ.శ్రీనివాస్, రాధారపు రాజ మల్లయ్య లతో పాటు అధిక సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఆలయ శిల్క్స్ వద్ద చేనేత వస్త్ర వ్యాపారుల ఆందోళన

**విజయవాడ** ఆలయ శిల్క్స్ ముందు చేనేత వస్త్ర వ్యాపారులు ఆందోళనకు దిగారు. అవినాష్ గుప్తా ఆస్తులు జప్తు చేసి మా అప్పులు తీర్చాలని డిమాండ్ చేసారు. ధర్మవరం వ్యాపారులను ఇటీవల బంధించి హింసలు పెట్టిన అవినాష్ గుప్తాను పోలీసులు అరెస్టు చేసారు. తవ్వే కొద్దీ అవినాష్ గుప్తా అక్రమాలు వెలుగులోకి వస్తున్నాయి. హైదరాబాద్, తెనాలి, విజయవాడ, ధర్మవరం, మంగళగిరి ప్రాంత వ్యాపారులను అవినాష్ మోసం చేసినట్లు సమాచారం. అప్పు అడిగితే బెదిరింపులు, బందించి, దండించడం గుప్తా నైజం. అవినాష్ గుప్తా ఆస్తులు స్వాధీనం చేసుకుని అప్పులు తీర్చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అందోళనకారులు కోరుతున్నారు.

# గండిగూడెం చెరువులోని చేపలు మృతి

**సంగారెడ్డి** సంగారెడ్డి జిల్లా అమీన్ పూర్ మండలం దయరా గ్రామంలోని గండిగూడెం పెద్ద చెరువు లో భారీ సంఖ్యలో చేపలు మృత్యువాత పడ్డాయి. మూడురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు అదే అదునుగా రసాయన పరిశ్రమల నుంచి చెరువులోకి విడుదల చేస్తున్న వ్యర్ధజలాలకు చేపలు చనిపోతున్నాయంటూ మత్స్య కారులు ఆందోళనకు దిగారు. గతంలో కూడా ఇలాగే రసాయన పరిశ్రమల నుంచి విడుదలైన వ్యర్ధ జలాలతో చేపలు మృతి చెందాయి. పిసిబి అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.

# తెలంగాణలో ఎడతెరపిలేని వర్షాలు



ములుగు, కొత్తగూడెంలో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను అందుబాటులో ఉంచాలని అధికారులకు సీఎస్ శాంతి కుమార్ సూచించారు. హైదరాబాద్‌లోనూ 40 మంది బృందం గల ఒక బృందం సిద్ధంగా ఉందని తెలిపారు. అయితే ఇప్పటివరకు రాష్ట్రంలో ఏవిధమైన నష్టం వాటిల్లలేదని ముఖ్యంగా రాష్ట్రంలో చెరువులు, కుంటలకు నష్టం వాటిల్లలేదని, గ్రామీణ ప్రాంతాలలో రహదారుల పరిస్థితి కూడా మెరుగ్గానే ఉన్నాయని తెలిపింది. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలోనూ 50 శాతం నీటి నిల్వలు మాత్రమే ఉన్నందున భారీ వరద వచ్చినా ఇబ్బందులు ఉండవని చెప్పుకొచ్చారు. అన్ని రిజర్వాయర్లు, చెరువుల వద్ద ముందు జాగ్రత్త చర్యలను చేపట్టినట్టు తెలిపారు.

### గోదావరి ప్రమాద హెచ్చరిక

ఇక రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువన ఉన్న రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తుండటంతో గోదావరికి వరద పొటెత్తుతోంది. భద్రాచలం వద్ద గోదావరి 41.3 అడుగుల మేర ప్రవహిస్తుంది. కాగా వరద ఉధృతి పెరిగితే నేటి రాత్రికి ఒకటో ప్రమాద సూచీ జారీ అయ్యే అవకాశం ఉందని శాంతి కుమారి తెలిపారు. ప్రస్తుతం అక్కడి పరిస్థితిని మా అధికారులు సమీక్షిస్తున్నారన్నారు. రాష్ట్రంలో కురుస్తున్నఈ వర్షాలు వ్యవసాయానికి అత్యంత అనుకూలంగా ఉన్నాయని తెలిపారు.

### అన్ని శాఖలు అప్రమత్తం

రాష్ట్రంలో గత నాలుగేళ్లలో ఏవిధమైన అతిసార వ్యాధి, ఇతర అంటూ వ్యాధుల వ్యాప్తి లేదని అయినప్పటికీ, ముందుజాగ్రత్త చర్యగా ప్రతీ గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీల్లోని మంచినీటి ట్యాంకులలో విస్తృత స్థాయిలో క్లోరినేషన్ చేసినట్టు సీఎస్ వివరించారు. రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, పంచాయతీరాజ్, విద్యుత్, ఆర్అండ్‌బీ శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ముఖ్యంగా నీటిపారుదల శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు వరద పరిస్థితిపై సంబంధిత చీఫ్ ఇంజినీర్‌తో సమీక్ష నిర్వహించారు.

### హైదరాబాద్‌లో ఎమర్జెన్సీ బృందాలు

గ్రేటర్ హైదరాబాద్‌లో ఇప్పటికే 426 మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలు, 157 స్టాటిక్ టీంలను ఏర్పాటు చేయడంతో పాటు నగరంలో ఉన్న 339 నీటి నిల్వ (వాటర్ లాగింగ్ పాయింట్స్) ఉండే ప్రాంతాలపై ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేశామని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. నగరంలోని 185 చెరువులు, కుంటలలో నీటి నిల్వలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామన్నారు. అయితే.. మరో మూడు రోజుల పాటు నగరంలో ఇలాంటి పరిస్థితే ఉంటుందన్న సమాచారంతో అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.

### అవసరమైతే హెలికాప్టర్ సేవలు

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ పూర్తి అప్రమత్తంగా ఉండాలని మంత్రి హరీశ్ రావు సూచించారు. ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. సబ్‌సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్‌లోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండాలన్నారు. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు, ఏజెన్సీ ప్రాంతాల్లో ప్రజలకు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

### గర్భిణీలపై ప్రత్యేక దృష్టి

ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర స్థాయిలో స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 040-24651119 ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. జిల్లా స్థాయిలోనూ కాల్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. 108, 102 వాహన సేవలు పూర్తి స్థాయిలో వినియోగించాలని సూచించారు. గర్భిణులను ఇంటి నుంచి ఆసుపత్రికి, ఆసుపత్రి నుంచి ఇంటికి చేర్చేందుకు అమ్మ ఒడి వాహన సేవలు వినియోగించుకోవాలన్నారు. కేసీఆర్ కిట్ డేటా ఆధారంగా గర్భిణుల డెలివరీ డేట్ ముందుగా తెలుసుకొని వారికి అవసరమైన వైద్య సేవలు అందేలా చూడాలని హరీశ్ రావు తెలిపారు.

### కరెంట్ వైర్లు తాకొద్దు

రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో విద్యుత్ శాఖ అప్రమత్తమైంది. పలు ప్రాంతాల్లో చెట్లు విరిగి 345 కరెంట్ స్తంభాలు విరిగిపోగా చాలా వరకు పునరుద్ధరించినట్టు టీఎస్ ఎస్పీడీసీఎల్ సీఎండీ రఘుమా రెడ్డి తెలిపారు. ఇంత వర్షం ఉన్నప్పటికీ ఎక్కడా కరెంట్ పోవడం లేదన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ఎప్పటికప్పుడు తమ ఉద్యోగులు, ఇంజినీర్స్ పర్యవేక్షణ చేస్తున్నారని తెలిపారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని అదేశించినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రజలు, వినియోగదారులు విద్యుత్ స్తంభాలు, వైర్లు నీళ్లలో ఉన్న కరెంట్ వైర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ తకొద్దని హెచ్చరించారు. ఎక్కడైనా వైర్లు తెగితే తన సంస్థ టోల్ ఫ్రీ, ఇతర కంట్రోల్ రూం నెంబర్ (1912,100,7382071574,7382072106 ,7382072104) లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. వర్షాల కాలంలో విద్యుత్ సరఫరాలో హెచ్చుతగ్గులు ఉంటాయి అలాంటప్పుడు ఇంట్లో కరెంట్ ఆఫ్ చేయాలన్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమైతే.. తమకు ఫిర్యాదు చేయాలని.. వెంటనే అక్కడ విద్యుత్ సరఫరా నిలిపివేయటం కానీ, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కానీ చేస్తామన్నారు.

# రేవంత్‌రెడ్డికి మరింత బలం

ఎప్పటికీ క్షమించలేం. మహిళల భద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం ఎన్నటికీ రాజీపడదు. ఈ ఘటనకు కారణమైన నిందితులను విడిచిపెట్టేది లేదని దేశ ప్రజలకు భరోసాను ఇస్తున్నాను. మణిపూర్‌లో జరిగిన దారుణ ఘటనపై రాజకీయాలకు అతీతంగా అందరూ స్పందించాలి. ఈ ఘటనకు కారణమైన వారిని శిక్షించేందుకు చట్టం అన్ని రకాలుగా పనిచేస్తుంది అని ప్రధాని మోదీ వెల్లడించారు.పార్లమెంట్ వర్షాకాల సమావేశాల గురించి మాట్లాడిన ప్రధాని మోదీ ఈ సమావేశాల్లో కీలక బిల్లులను తీసుకురాబోతున్నట్లు వెల్లడించారు. సభలు సజావుగా సాగేందుకు విపక్షాలు సహకరించాలని అన్ని బిల్లులపై చర్చ జరగాలని కోరారు. ప్రతి అంశంపై కూలంకషంగా చర్చించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ముఖ్యమైన బిల్లులపై చర్చించేందుకు సభా సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు.మణిపూర్‌లో గత కొన్నిరోజులుగా రెండు జాతుల మధ్య చెలరేగిన హింసాత్మక ఘటనలు రోజు రోజుకూ తీవ్ర రూపం దాల్చుతున్నాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని చర్యలు తీసుకున్నా ఉద్రిక్తతలు మాత్రం చల్లారడం లేదు. మే 3 వ తేదీన తొలిసారి ఉద్రిక్తతలు చోటు చేసుకున్నాయి. అయితే ఆ మరుసటి రోజు అంటే మే 4 వ తేదీన ఓ కుకీ వర్గానికి చెందిన ఇద్దరు మహిళలపై గ్రామస్థులు అత్యంత అమానవీయంగా ప్రవర్తించారు. వారిని నగ్నంగా చేసి.. ఊర్లో ఊరేగించారు. అయితే మే 4 వ తేదీన జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ వీడియో యావత్ దేశాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేస్తోంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలను అలా నగ్నంగా ఊరేగించడం చాలా దారుణమని నెటిజన్లు, ప్రజలు మండిపడుతున్నారు.

# పవన్ కళ్యాణ్‌పై కేసు నమోదు

ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు ఏయే హెడ్డింగ్స్ తో ప్రచురించాయో వివరాలు కూడా ఇచ్చారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పవన్ కళ్యాణ్ గ్రామ, వార్డు వాలంటీర్లు, వాలంటీర్ల వ్యవస్థ, ఏపీ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేశారని పేర్కొన్నారు. ఎన్సీఆర్బీ డేటా ప్రకారం ఏపీలో 29 వేల మంది మహిళలు అదృశ్యం కావడానికి వాలంటీర్లే కారణమని పవన్ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. ఒంటరి మహిళల నుంచి సంక్షేమ పథకాల కోసమంటూ డేటా తీసుకుని వాటిని అసాంఘిక శక్తుల చేతుల్లో పెడుతున్నారని, దీంతో మహిళల అక్రమ రవాణా జరుగుతోందని పవన్ చెప్పినట్లు పేర్కొన్నారు.వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిన ప్రభుత్వం మహిళల ఇబ్బందుల్ని ఆసరాగా చేసుకుని వారి అక్రమ రవాణాకు పాల్పడుతోందని పవన్ చెప్పినట్లు తెలిపారు. వాలంటీర్లు ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మహిళల్ని టార్గెట్ చేసి వారిని అక్రమ రవాణాకు ప్రోత్సహిస్తున్నారని చెప్పారన్నారు. ఇందులో 14 వేల మంది మహిళలనే పోలీసులు గుర్తించారని, మరో 16 వేల మందిని గుర్తించాల్సి ఉందని కూడా చెప్పారన్నారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విస్తృతంగా ప్రచారం అయ్యారని పేర్కొన్నారు. మహాత్మగాంధీ సిద్ధాంతమైన గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులేస్తున్న ఏపీ ప్రభుత్వం ఇందులో భాగంగా గ్రామ, వాలంటీర్ల వాలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చిందని, దీంతో పేదలకు సంక్షేమ పథకాలు పేదలకు ఎలాంటి అవినీతి లేకుండా ఇళ్లవద్దే అందుతున్నాయని తెలిపారు. వాలంటీర్ల వ్యవస్థను పేదలతో పాటు ఎన్నో రాష్ట్రాలు మెచ్చుకుని రోల్ మోడల్ గా తీసుకుంటున్నాయన్నారు. ఇలాంటి తరుణంలో వాలంటీర్ల వ్యవస్థపై పవన్ చేసిన వ్యాఖ్యలు ఈ వ్యవస్థకు మచ్చతెచ్చేలా, వారి పరువుతీసేలా ఉన్నాయన్నారు. అలాగే ఒంటరి మహిళల్లో భయాందోళనలు కలిగించేలా ఉన్నాయన్నారు. కాబట్టి ప్రభుత్వం 1973 నాటి కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ లోని సెక్షన్ 199(4)బీ ప్రకారం పబ్లిక్ ప్రాసిక్యూటర్ కు తగిన కోర్టులో పవన్ కళ్యాణ్ తో పాటు ఆయన వ్యాఖ్యల్ని ప్రచురించిన ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలపై పరువునష్టం దావా కోరుతూ పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతిస్తున్నట్లు గ్రామ, వార్డు సచివాలయాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ ఈ ఉత్తర్వుల్ని జారీ చేశారు.

# పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరి భవిష్యత్‌కు గ్యారంటీ

ఒక్కరి పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు కమిటీలు యాక్షన్ ప్లాన్ ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాక్ ఆఫీస్ బృందంగా దాదాపు 10మంది సభ్యులతో ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేస్తున్నట్లు చంద్రబాబు తెలిపారు.బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌ఛార్జ్, యూనిట్ ఇన్‌ఛార్జ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పనితీరును కమిటీ సభ్యులు మదింపు చేయనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలోనే సరిదిద్దుకునేలా కమిటీలు ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. నాలుగు స్థాయిల్లో ప్రతీ ఒక్కరి పనితీరును పరిశీలించి వారికి పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని నిర్ణయించినట్లు చంద్రబాబు తెలిపారు.

### ప్రతి ఇంచార్జ్ పని తీరుపై రెండు స్రర్వేలు

ప్రతీ ఇన్‌చార్జ్ పనితీరుపై రెండేసి సర్వేలు నిర్వహిస్తూ ప్రతి నెలా నివేదిక ఇచ్చే ప్రక్రియకు చంద్రబాబు శ్రీకారం చుట్టారు. ప్రతీ నియోజకవర్గంలో గత మూడు ఎన్నికల ఫలితాలు విశ్లేషించి తాజా పరిస్థితులకు తగ్గట్టుగా నేతలకు యాక్షన్ ప్లాన్‌ను కమిటీలు ఇవ్వనున్నాయి. ఇందుకోసం ప్రతీ నియోజకవర్గానికి బ్యాకాఫీస్ బృందంగా ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేశారు. బూత్ కమిటీలు, క్లస్టర్ ఇన్‌చార్జ్ యూనిట్ ఇన్ఛార్జ్ పనితీరును కమిటీ సభ్యులు ఎప్పటికప్పుడు పరిశీలించనున్నారు. ఏ స్థాయిలో పొరపాటు ఉంటే ఆ స్థాయిలో తప్పులు సరిదిద్దుకునేలా ప్రతినెలా నివేదికలు ఇవ్వనున్నాయి. బూత్ స్థాయి నుంచి ఇంఛార్జి స్థాయి ప్రతీ ఒక్కరి పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలించి తగిన ప్రాధాన్యత ఇచ్చి పదవుల్లో ప్రాధాన్యం కల్పించాలని చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు.

### పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికి గుర్తింపు

పార్టీ కోసం పని చేసిన ప్రతి ఒక్కరి భవిష్యత్‌గు భరోసా ఇచ్చే లక్ష్యంతో చంద్రబాబు దీన్ని ప్రారంభించినట్లుగా తెలుస్తోంది. పార్టీలో పలు వ్యవస్థలు ఇప్పటికే చురుగ్గా పని చేస్తున్నాయి. అయితే పర్యవేక్షణ అనేది చాలా ముఖ్యం కాబట్టి ఈ అంశంపై చంద్రబాబు ఎక్కువగా దృష్టి సారించినట్లుగా చెబుతున్నారు.

# రేవంత్‌రెడ్డికి మరింత బలం

చోటు కల్పించారు.రేవంత్ రెడ్డి ఈ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించనున్నారు.ఈ కమిటీ ప్రతిపాదనకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆమోద ముద్ర వేశారని తక్షణమే ఇది అమల్లోకి వస్తుందని కాంగ్రెస్ పార్టీ పేర్కొంది. ఇక, ఈ కమిటీలో ఎక్స్ అఫిషియో మెంబర్స్‌గా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు, స్టేట్ సేవా దళ్ చీఫ్ ఆర్గనైజర్ ఉండనున్నారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి, బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, జగ్గారెడ్డి, గీతారెడ్డి, మహమ్మద్ అజారుద్దీన్, అంజన్ కుమార్ యాదవ్, జానారెడ్డి, హనుమంత రావు, పొన్నాల లక్ష్మయ్య, ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, మధుయాష్కి గౌడ్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, చల్లా వంశీచంద్ రెడ్డి, ఎస్ఏ సంపత్ కుమార్, రేణుకా చౌదరి, బలరాం నాయక్, పొడెం వీరయ్య, సీతక్క, షబ్బీర్ అలీ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావు, సునీతా రావు ఉన్నారు.

# అరెస్ట్ చేసుకోండి

కల్యాణ్ మాట్లాడారు. ఈ సందర్భంగా వాలంటీర్లపై తాను చేసిన వ్యాఖ్యల విషయంలో కేసులు పెట్టారు పవన్ ను విచారించాలని జీవో ఇచ్చారని అరెస్ట్ చేసే అవకాశం ఉందని జరుగుతున్న ప్రచారంపై స్పందించారు. ఇలాంటి కేసులకు భయపడితే తాను పార్టీ ఎందుకు పెడతానని ప్రకటించారు. తనను ప్రాసిక్యూషన్ చేయాలని ప్రభుత్వం జీవో ఇచ్చిందని.. చేసుకోవచ్చని స్పష్టం చేశారు. జగన్ సై అంటే తాను సై అన్నారు.

### డేటా చౌర్యంపై కేంద్రం దృష్టికి తీసుకెళ్తా

వాలంటీర్లకు అధిపతి ఎవరని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. వాలంటీర్లు సేకరిస్తున్న డౌట్ మెత్తం ప్రైవేటు సంస్థ అయిన ఎఫ్.వో.ఏకు వెళ్తుందని, ఏ జీవో కింద దీన్నిప్రైవేటుపరం చేశారని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. నేను మాట అన్నానంటే అన్నింటికీ సిద్ధపడే అంటానని స్పష్టం చేశారు. వాలంటీర్లు సేకరించే సమాచారం అంతా డేటా ప్రొటెక్షన్ కిందకు వస్తుందన్నారు. అలాంటి డేటా నానక్ రామ్ గూడలోని ఎఫ్ఓఏ సంస్థకు వెళ్తోందన్నారు. తాను కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో మాట్లాడానని తప్పు చేసిన వాళ్లు శిక్షకు గురవక తప్పదన్నారు. వాలంటీర్లు ఓ ఎనిమిదేళ్ల పాపను రేప్ చేస్తే ఎవరికి ఫిర్యాదు చేయాలని ప్రశ్నించారు. ఓ వాలంటర్ తన ఇల్లు రోడ్ వైడెనింగ్‌లో అన్యాయంగా కూల్చేశారని తనను కలిసిందని తర్వాత నెలకే ఆమె అన్నయ్య అనుమానాస్పదంగా చనిపోయారన్నారు. ఈ కారణంగానే జనవాణిని ప్రారంభించామని పవన్ కల్యాణ్ తెలిపారు.

### మర్డర్లు చేసిన వారిని ప్రాసిక్యూషన్ చేయరా

తనను ప్రాసిక్యూషన్ చేసేందుకు అనుమతి ఇచ్చారని మర్డర్లు చేసిన వారికి ప్రాసిక్యూషన్ ఉండదా అని ప్రశ్నించారు. పొరపాటున అత్యాచారాలు జరుగుతాయన్నారు వారిని ప్రాసిక్యూట్ చేయరా అని ప్రశ్నించారు. వాలంటీర్లు సేకరించే సమాచారాన్ని ఏ జీవో కింద ప్రైవేటు పరం చేశారు..దానిపై విచారణ జరగాల్సిందేనని పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. డేటా చౌర్యం అత్యంత తీవ్రమైన నేరమని.. దీన్ని కేంద్రం దృష్టికి తీసుకెళ్తానని ప్రకటించారు. జగన్‌కు తన మన అనే బేధాలేవీ లేవని ఆయనను ఇంటికి పంపాలని కుదిరితే చర్లపల్లి జైలుకు పంపాలన్నారు. ప్రజలు బాగుండాలంటే పరిపాలన బాగుండాలన్నారు. గతంలో కూడా అవినతి ఉంది కానీ కొండలు దోచేంత అవినీతి లేదని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.

### రాబోయే ఎన్డీఏ ప్రభుత్వంలో జనసేనది కీలక పాత్ర

తాను కోరుకుంటే ముఖ్యమంత్రిని కాలేనని ప్రజలు కోరుకుంటేనే ముఖ్యమంత్రి అవుతానన్నారు. ఎన్డీఏ ప్రభుత్వంలో జనసేనది కీలకమైన పాత్ర ఉంటుందని స్పష్టం చేశారు. పంచకర్ల రమేష్ బాబుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పంచకర్లకు పార్టీలో ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

# నడిరోడ్డుపై కిషన్ రెడ్డి అరెస్ట్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. చలో బాటసింగారం పిలుపు నేపథ్యంలో ఆయన్న శంషాబాద్ ఎయిర్‌పోర్టు సమీపంలోని ఓఆర్ఆర్‌పై అదుపులోకి తీసుకున్నారు. కిషన్ రెడ్డితో పాటు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, రామచంద్రా రెడ్డి తదితరులను అరెస్టు చేశారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రజాసమస్యలను గుర్తించడంలో భాగంగా హైదరాబాద్ శివారు బాటసింగారంలో ఎనిమిదేళ్లుగా అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాయాలను పరిశీలించేందుకు బీజేపీ నేతలు పిలుపునిచ్చారు.

ఈ క్రమంలో ఉదయం నుంచి బీజేపీ నేతలను ఎక్కడికక్కడ అరెస్టులు చేశారు. ఆ పార్టీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్, డీకే అరుణ తదితరులను హౌజ్ అరెస్టు చేసారు. ఢిల్లీ నుంచి వచ్చిన కిషన్ రెడ్డి నేరుగా బాటసింగారం బయల్దేరగా.. మార్గమధ్యలో ఓఆర్ఆర్‌పై ఆయన కాన్వాయ్‌ను రాచకొండ పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కిషన్ రెడ్డి, రఘునందన్ రావు సహా పలువురు నేతలు జోరువానలో నడి రోడ్డుపైనే బైఠాయించారు. బాటసింగారం వెళ్లేందుకు అనుమతి లేదని పోలీసులు కిషన్ రెడ్డికి చెప్పగా వారితో ఆయన వాగ్వాదం పెట్టుకున్నారు. నీనేమైనా ఉగ్రవాదినా ? టెర్రరిస్టునా ? అని ప్రశ్నించారు. తనను చంపేస్తే చంపేయండి అని మండిపడ్డారు. కచ్చితంగా తాను బాటసింగారం వెళ్లి తీరుతానని.. ఇంటికి వెళ్లే ప్రసక్తి లేదని తేల్చిచెప్పారు. తనకు ఎక్కడికైనా వెళ్లే హక్కు ఉందని అన్నారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా మారుతుందని అప్రమత్తమైన పోలీసులు నేతలను అరెస్టు చేసారు. కిషన్ రెడ్డి సహా రఘునందన్ అరెస్టు చేసి వాహనంలో అక్కడి నుంచి బీజేపీ కార్యాలయానికి తరలించారు.

### నా అరెస్టును కేసీఆరే చేయించారు

కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి కిషన్ రెడ్డి రాష్ట్రపతికి, లోక్ సభ స్పీకర్ ఓంబిర్లాకు లేఖ రాశారు. తనను పోలీసులు అరెస్టు చేయడం గురించి అందులో పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తనపై కక్ష కట్టుకొని అరెస్టు చేయించారని కిషన్ రెడ్డి ఆరోపించారు. అకారణంగా అరెస్టు చేసినందుకు కేసీఆర్‌ను తప్పుపడుతున్నానని, కేసీఆర్ ఒత్తిడి వల్లే పోలీసులు అరెస్టు చేశారని అన్నారు.

ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం కింద తెలంగాణకు 2.5 లక్షల ఇళ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. ఒక కేంద్ర మంత్రిగా, ఎంపీగా ఈ పథకాన్ని తాను పర్యవేక్షించాల్సి ఉందని చెప్పారు. అందులో భాగంగా తాను పరిశీలనకు వెళ్తుండగా పోలీసులు అడ్డగించి అరెస్టు చేశారని లేఖలో వెల్లడించారు. ఈ విషయాన్ని మీకు తెలియజేస్తున్నానని, కేంద్ర మంత్రిగా, ఎంపీగా తాను చేయాల్సిన విధులకు తెలంగాణ ప్రభుత్వం ఆటంకం కలిగించినందుకు గానూ ఈ విషయం మీకు తెలియజేస్తున్నానని లేఖలో రాశారు.

# దిగ్భ్రాంతి నుంచి బయటపడని బండ

ఆయన ఢిల్లీ వెళ్లారు. ఢిల్లీలో కొంతమంది సీనియర్ నాయకులతో ఆయన తన ఆవేదన పంచుకున్నారు. గురువారం నుంచి పార్లమెంటు సమావేశాలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో ఆయన ఢిల్లీ వెళ్లారు. ఈ సందర్భంగా పార్టీకి సంబంధించిన కొంతమంది సీనియర్ నాయకులను ఆయన కలిశారు.. రాష్ట్రంలో పార్టీ పరిస్థితిపై ఆయన వారి దృష్టికి తీసుకెళ్లారు. "పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్టీ ఇన్చార్జిలు తరుణ్ చుగ్, సునీల్ బన్సల్, శివ ప్రకాష్ ఏనాడూ నా పని తీరు తప్పు పట్టలేదు. ఏమైనా తప్పులు చేసి ఉంటే పార్టీ బాధ్యులు నాకు చెప్పేవారు. కానీ, అలా ఏదీ జరగలేదు. నా సభలతో సహా పార్టీ కార్యక్రమాలు మొత్తం ఇన్ ఛార్జ్ లే నిర్ణయించేవారు. నేను ఏదీ ఏకపక్షంగా నిర్ణయం తీసుకోలేదు. నాకంటూ సోషల్ మీడియా విభాగం కూడా లేదు. పార్టీయే దానిని నిర్వహించేది. ఇతరులకు వ్యతిరేకంగా పోస్టులు చేయాల్సిందిగా నేనెప్పుడూ ఎవరికీ చెప్పలేదు. రాష్ట్రంలో బిజెపికి 47 సీట్లు వస్తాయని రాష్ట్ర ఇంటిలిజెన్స్ వర్గాలు నివేదికల ద్వారా తెలిపాయి. నేను అధ్యక్షుడిగా కొనసాగి ఉంటే పార్టీని గెలిపించి మోడీకి అప్పగించేవాడినని" బండి సంజయ్ సీనియర్ నాయకులతో వాపోయినట్టు తెలుస్తోంది.

### తగిన పరిస్థితులు ఉన్నాయి

కర్ణాటక ఎన్నికల తర్వాత, అక్కడి ఫలితాలతో నిమిత్తం లేకుండా తెలంగాణలో బిజెపి గెలిచేందుకు తగిన పరిస్థితులు ఉన్నాయని సీనియర్ నాయకులతో బండి సంజయ్ వాపోయినట్టు తెలుస్తోంది. అంతా కలిసికట్టుగా పనిచేస్తే ఇప్పటికి గెలుపు సాధ్యమేనని బండి సంజయ్ వారి వద్ద ప్రస్తావించినట్టు సమాచారం.."నాకు గుండె జబ్బు ఉంది. అయినప్పటికీ ప్రతికూల వాతావరణం లో నేను పాదయాత్ర చేశాను. డాక్టర్లు వద్దన్నప్పటికీ పాదయాత్ర చేశాను. తొలి దశలో పాదయాత్ర చేస్తున్నప్పుడు కాళ్లకు రక్తం కారుతున్నప్పటికీ పట్టించుకోలేదు. ఇప్పుడు లేకుండా తిరిగాను. సంజయ్ నువ్వు వీధి పోరాటాలు చెయ్యి. నేను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు అలానే వ్యవహరించారని.. నాతో ఒక సీనియర్ నాయకుడు చెప్పాడు. నేను కూడా అలాగే చేశాను. ఏనాడూ ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తానని చెప్పలేదు. ఇదే విషయాన్ని బహిరంగ సభలోనూ చెప్పాను. అసలు అసెంబ్లీకే పోటీ చేయబోనని అమిత్ షా, జేపీ నడ్డా, బిఎల్ సంతోష్ సమక్షంలో చెప్పాను. తెలంగాణలో పార్టీని అధికారంలోకి తీసుకొచ్చిన తర్వాత పక్క రాష్ట్రంలో పనిచేస్తానని చెప్పాను" అని బండి సంజయ్ నాయకుల వద్ద వాపోయినట్టు తెలుస్తోంది.

### ప్రోటోకాల్ ప్రకారమే ప్రకటనలు

ఇక తన పాదయాత్రకు సంబంధించి, కార్యక్రమాలకు సంబంధించి ప్రోటోకాల్ ప్రకారమే ప్రకటనలు ఇచ్చామని బండి సంజయ్ స్పష్టం చేసినట్టు తెలుస్తోంది. ఈ ప్రకటనల కోసం ఒక టీమ్ ఉందని, ప్రకటనల డిజైన్ కూడా వారే చేయిస్తారని సంజయ్ వెల్లడించినట్టు సమాచారం. ప్రకటనల్లోనూ అతిథుల ఫోటోల తర్వాతే తన ఫోటో వేసేవారని బండి సంజయ్ ఈ సందర్భంగా సీనియర్ నాయకుల వద్ద తెలిపినట్టు సమాచారం. ప్రకటనల కోసమే కాకుండా కార్యకర్తలపై దాడులు జరిగినప్పుడు వారి ప్రాణాలు కాపాడేందుకు ఆసుపత్రుల బిల్లులకు కూడా లక్షల రూపాయలు ఖర్చు చేశామని, కార్యకర్తలు జైలుకు వెళ్తే న్యాయ సహాయం కోసం పార్టీ నుంచే అందించామని బండి సంజయ్ వివరించినట్టు తెలుస్తోంది. ఎమ్మెల్యే రాజాసింగ్ పిడి యాక్ట్ కింద అరెస్టు అయితే బిజెపి లీగల్ టీమే సహాయం అందించిందని ఆయన గుర్తు చేశారు. ప్రకటనల ఖర్చు గురించి మాట్లాడేవారు కార్యకర్తల కోసం పెట్టిన ఖర్చు గురించి కూడా మాట్లాడి ఉంటే బాగుండేదని సంజయ్ వ్యాఖ్యానించినట్టు తెలుస్తోంది.. అధికార పార్టీకి ధీటుగా ప్రకటనలు ఇచ్చి బిజెపి అధికారంలోకి వస్తుందని సంకేతాలు ప్రజల్లో కలిగించాలన్నదే తమ ఉద్దేశమని సంజయ్ అన్నట్టు సమాచారం.

### బతుకులను నాశనం చేస్తాయి

తెలంగాణలో హిందుత్వం గురించి బిజెపి మాట్లాడకపోతే కెసిఆర్, ఎంఐఎం కలిసి హిందువుల బతుకులను నాశనం చేస్తాయని బండి సంజయ్ వారి వద్ద ప్రస్తావించినట్టు సమాచారం. తాను పాస్పోర్ట్, మీసాలు లేని ముస్లింల గురించే మాట్లాడాను తప్ప సామాన్య ముస్లింల గురించి ఒక్క వ్యాఖ్య కూడా చేయలేదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఇదే సమయంలో ప్రాజెక్టుల్లో అవినీతి, ఉద్యోగులపై 371 జీవో, రహదారుల నిధుల మళ్లింపు, ఇప్పుడు భూముల గురించి మాట్లాడానని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. తన కారణంగా పార్టీలో చేరాలనుకునేవారు ఆగలేదని, తాను పార్టీ అధ్యక్షుడయిన తర్వాతనే కొండా విశ్వేశ్వర్ రెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, బూర నర్సయ్య గౌడ్, మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, పాల్వాయి హరీష్, జిట్టా బాలకృష్ణారెడ్డి, మాజీ డిజిపి కృష్ణ ప్రసాద్ వంటి వారు పార్టీలో చేరిన విషయాన్ని మర్చిపోరాదన్నారు. బిజెపి గెలుస్తుందనే నమ్మకాన్ని కలిగించినందు వల్లే ఈటెల రాజేందర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి లాంటివారు పార్టీలో చేరిన విషయాన్ని బండి సంజయ్ గుర్తు చేశారు. పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాత్రం స్థానిక కార్యకర్తల అభిప్రాయం నిర్ణయం తీసుకుంటానని తనకు స్వయంగా చెప్పారని బండి సంజయ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీ సభల్లో వేదికలపై నేతలు అందరికీ అవకాశం ఇచ్చానని, తనకు కుర్చీ లేకుండా చేసినప్పటికీ పట్టించుకోలేదని తెలిపారు. నేను ఎవరిపైనా ఫిర్యాదు చేయలేదని, చేసిన పనులు చెప్పుకోలేదని, అదే తన తప్పైందని బండి బాధపడినట్టు సమాచారం. బండి సంజయ్ తమ వద్ద చేసిన వ్యాఖ్యలను ఆ సీనియర్ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్టు సమాచారం.

# చంద్రుడికి మరో అడుగు దూరంలో

సంబంధించిన సమాచారాన్ని ఎప్పకటిప్పుడు వెల్లడిస్తోంది.అంతర్జాతీయ చంద్ర దినోత్సవం. ఈ సందర్భంగా చంద్రయాన్-3ని చంద్రుడికి మరింత చేరువ చేస్తూ భారత్ ఈ వేడుక చేసుకుంటోంది అని ట్విట్టర్ వేదికగా ఇస్రో పేర్కొంది. కాగా, జులై 14న ఈ వ్యోమనౌకను ఎల్వీఎం3-ఎం4 రాకెట్ ద్వారా విజయవంతంగా భూకక్ష్యలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే.ఆ తర్వాతి రోజు తొలిసారిగా దీని కక్ష్యను పెంచారు. ఇప్పటి వరకు దశలవారీగా నాలుగుసార్లు పెంచి.. చంద్రయాన్-3ని చంద్రుడికి చేరువచేస్తున్నారు. ఐదో కక్ష్య పూర్తయిన అనంతరం ఈ వ్యోమనౌక చంద్రుడి కక్ష్యలోకి వెళ్తుంది. అంతా అనుకున్నట్లు సాగితే ఆగస్టు 23న సాయంత్రం చంద్రుడిపై ల్యాండర్ అడుగుపెడుతుంది. చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండ్ అయితే ఈ ప్రయోగం దాదాపు విజయవంతమైనట్లే. చంద్రయాన్-2 సాఫ్ట్ ల్యాండ్ కాకపోవడం వల్లనే విఫలమైన విషయం తెలిసిందే.

# మైనార్టీలకు శుభవార్త

సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారని స్పష్టం చేశారు. మైనార్టీలకు ఆర్థిక సాయం అందించే కార్యక్రమంపై రెండు లేదా మూడు రోజుల్లో అధికారిక ఉత్తర్వులు జారీ చేయనున్నట్టు మంత్రి హరీశ్ రావు పేర్కొన్నారు.అయితే తెలంగాణ సర్కార్ ఇప్పటికే రాష్ట్రంలో వెనుబడిన కులవృత్తులు, చేతివృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సాయం ప్రకటించింది. ఈ పథకంలో భాగంగా.. తొలివిడత చెక్కులు కూడా పంపిణీ చేసింది ప్రభుత్వం. ఈ పథకం కోసం సుమారు 50 లక్షలకు పైగా బీసీలు అప్లై చేసుకోగా.. అర్హులైన ప్రతీ ఒక్కరికి సాయం అందించనున్నట్టు సర్కారు ప్రకటించింది. క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితాను సిద్ధం చేస్తున్న నేపథ్యంలో ప్రతీ నెల 15వ తారీఖున ఎంపికైన వారికి చెక్కులు అందించనుంది ప్రభుత్వం. ఇదిలా ఉండగానే మైనార్టీలకు కూడా లక్ష సాయం అందిస్తామని రెండు మూడు రోజుల్లోనే ఉత్తర్వులు కూడా వస్తాయని మంత్రి హరీశ్ రావు ప్రకటించటం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.ఇదిలా ఉంటే మరోవైపు రాష్ట్రంలో దళిత బంధు పథకంలో భాగంగా మొదటి విడతలో అర్హులకు 10 లక్షల సాయం అందించిన కేసీఆర్ సర్కారు ఇప్పుడు రెండో విడత అమలుకు కసరత్తు చేస్తోంది. దళిత బంధు పథకం అమలు చేయటంతో అటు బీసీలు, ఇటు మైనార్టీలకు కూడా సాయం అందించాలని పెద్ద ఎత్తున డిమాండ్లు వినిపించాయి. అటు విపక్ష నేతల నుంచే కాకుండా సామాన్య ప్రజల నుంచి కూడా డిమాండ్లు, విజ్ఞప్తులు రావటంతో పరిగణలోకి తీసుకున్న కేసీఆర్ సర్కారు ఆ దిశగా అడుగులు వేస్తోంది.

# పోలీసుల అదుపులో నైట్ అవుట్ గ్యాంగ్

**విశాఖపట్నం** విశాఖలో కొత్తగా నైట్ అవు ట్స్ పేరుతో గ్యాంగ్ ఏర్పాటైంది. కైలాస పురం ప్రాం తానికి చెందిన కొంతమంది యువ కులు ఇన్స్టాగ్రామ్ ద్వారా ఒక రికొకరు పరిచయ మయ్యారు. వీరం తా చెడు అలవాట్లకు బానిసలై అడ్డ దారుల్లో అక్రమ సంపాదనపై ద్రుష్టి సారించి దోపిడీలకు తెర లేపారు. అందుకోసం నైట్ అవుట్స్ పేరుతో గ్రూపు ఏర్పాటు చేసుకుని అర్ధరాత్రి సమయంలో బైక్లపై నగ ర శివారు ప్రాంతాలకు వెళ్లి లారీలను అడ్డగించి డ్రైవర్ల ను బెదిరించి డబ్బులు దోచు కుంటున్నారు.

ఈ తరహా నేరాలపై ఫిర్యాదులు అందడంతో వెస్ట్ సబ్ డివిజన్ క్రైమ్ పోలీసులు నిఘా పెట్టి ఏడుగురు సభ్యుల ముఠా ను అరెస్టు చేసినట్లు క్రైమ్ డీసీపీ నాగన్న తెలిపా రు. కైలా సపురం ప్రాంతానికి చెందిన సురేష్, లక్ష్మణ్, నరేంద్రకుమార్తో పాటు మరో నలుగురు మైనర్లు ఇన్ స్టాగ్రామ్ ద్వారా ఒకరికొకరు పరిచయ మయ్యారు.వీరి దోపిడీలపై బాధితులు ఎయిర్పోర్టు క్రైమ్ పోలీసులకు ఫిర్యా దు చేయడం తో నిందితులను గుర్తించి అరెస్టు చేశారు.

## ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతున్న
# సైకలాజికల్ హారర్ థ్రిల్లర్ 'అశ్విన్స్'



వసంత్ రవి, విమలా రామన్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అశ్విన్స్'శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపైబీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించారు. సైకలాజికల్ హారర్ థ్రిల్లర్‌గా వచ్చిన ఈ చిత్రం జూన్ 23న విడుదలై ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. హారర్ చిత్రలు ఇష్టపడే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచింది. ఇక ఇదిలా ఉంటే ఈ సినిమా ఓటీటీ రిలీజ్ డేట్‌కు ముహూర్తం కుదిరించుకుంది. ఈ సినిమా హక్కులను ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫాం నెట్‌ఫ్లిక్స్ దక్కించుకుంది. ఈ విషయాన్ని తెలుపుతూ.. "హెచ్చరిక: తెరపై కనిపించే వస్తువులు.. కనిపించే దానికంటే భయంకరంగా ఉండవచ్చు" అంటూ ట్విట్టర్‌లో రాసుకొచ్చింది. కాగా జులై 20నుంచి ఈ మూవీ తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్ కానుంది. గత నెల 23న విడుదలైన ఈ సినిమా నెల తిరక్కుండానే ఓటీటీలోకి వచ్చేస్తుంది.కథ విషయానికొస్తే.. అర్జున్ (వసంత్ రవి), అతని స్నేహితులు యూట్యూబర్స్ గా పని చేస్తూ.. హాంటెడ్ ప్రదేశాలు ఉన్న ఇల్లులు, కోటల్లో వ్లాగ్స్ చేస్తుంటారు. అలా ఛానెల్ కోసం డార్క్ టూరిజం మీద ఓ ఎపిసోడ్‌ను చేయాలని లండన్ శివారులోని ఐలాండ్‌లో ఉన్న ఇంటికి వెళతారు. అయితే అక్కడ ప్రముఖ ఆర్కియాలజిస్ట్ ఆర్తి రాజగోపాల్ (విమలారామన్) ఆత్మ తిరుగుతుందని.. పగతో ఆ కోటలో అడుగుపెట్టిన వారందరినీ చంపేస్తుందని తెలుసుకుంటారు. దీంతో అ ఆత్మను ఎలాగైన వారి కెమెరాలో బంధించాలని అనుకుంటారు. మరి అ ఆత్మతో.. అర్జున్, అతని స్నేహితులు ఎలాంటి అనుభవాలు ఎదుర్కొన్నారదే అశ్విన్స్ సినిమా స్టోరీ. ఈ చిత్రానికి కెమెరా: ఎడ్విన్ సాకే, సంగీతం: విజయ్ సిద్ధార్థ్, దర్శకత్వం: తరుణ్‌తేజ్.

# మానవజాతికే అవమానం..

## – మణిపూర్ ఘటనపై అక్షయ్‌కుమార్, రకుల్ ప్రీత్ సింగ్

మణిపూర్‌లో ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన వీడియో ఒకటి ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఆ మహిళల్ని నగ్నంగా పరేడ్ చేయించిన వ్యక్తిని పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేశారు. కుకీ తెగను చెందిన మహిళలను మైతేయి తెగకు చెందిన వ్యక్తులు నగ్నంగా ఊరేగించిన ఘటనపై దేశవ్యాప్తంగా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి. ఈ దారుణ ఘటనపై స్పందిస్తూ.. సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అక్షయ్‌కుమార్..**మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యానికి సంబంధించిన వీడియో చూసి అవాక్కయ్యా. ఇంకెప్పుడూ ఇలాంటి భయంకరమైన పని చేయాలనే ఆలోచన రానీయకుండా ఉండేలా.. దోషులకు కఠిన శిక్ష పడుతుందని ఆశిస్తున్నానని అక్షయ్‌కుమార్ ట్వీట్ చేశాడు.

# బాక్సాఫీస్ వద్ద బేబి హవా.. 6 డేస్ కలెక్షన్లు ఇవే.. !



టాలీవుడ్ హీరో ఆనంద్ దేవరకొండ వైష్ణవి చైతన్య హీరోహీరోయిన్లుగా వచ్చిన చిత్రం . హృదయ కాలేయం ఫేం సాయిరాజేశ్ దర్శకత్వం వహించాడు. ట్రయాంగిల్ లవ్ స్టోరీ నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రంలో విరాజ్ అశ్విన్ మరో లీడ్ రోల్ పోషించాడు. జులై 14న ప్రేక్షకుల ముందుకొచ్చిన ఈ చిత్రం తొలి రోజు నుంచి మంచి వసూళ్లు రాబడుతూ.. నిర్మాతలకు కాసుల వర్షం కురిపిస్తోంది. ఇప్పటివరకు ఆరు రోజుల్లో రూ.43.8 కోట్లు రాబట్టినట్టు నిర్మాత ఎస్‌కేఎన్ తెలిపారు.ఆరు రోజులు, వర్షాలు.. కానీ బేబి సినిమాపై మీ ప్రేమ, ఆప్యాయతలు అసమాన్యం. మీ ప్రేమకు కృతజ్ఞతలు.. అంటూ ఎస్‌కేఎన్ ట్వీట్ చేశారు. అతి త్వరలోనే బేబి రూ.50 కోట్ల గ్రాస్ మార్క్ చేరుకోవడం ఖాయమని చెబుతున్నారు ట్రేడ్ పండితులు. బ్రో విడుదలకు ముందే బేబి ఈ మార్క్‌ను చేరుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయంటున్నారు సినీ జనాలు. ఆనంద్ దేవర కొండ, వైష్ణవి చైతన్య మధ్య చిన్న నాటి ప్రేమ, ఆ తర్వాత వైష్ణవి కాలేజ్ స్టడీస్ కోసం టౌన్‌కు రావడం, అక్కడ విరాజ్ అశ్విన్ పరిచయం కావడం.. ఆ తర్వాత ముగ్గురు మధ్య ఎలాంటి ట్రయాంగిల్ లవ్ ట్రాక్ నడిచింది. ఈ ట్రాక్‌కు ఎలా శుభం కార్డు పడిందనే నేపథ్యంలో సాగుతూ మూవీ లవర్స్‌ను ఆకట్టుకుంటూ సక్సెస్‌ఫుల్‌గా స్క్రీనింగ్ అవుతోంది. బేబి చిత్రాన్ని మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మించారు. ఆనంద్ దేవరకొండ దీంతోపాటు గమ్ గమ్ గణేశా



## భర్తకు పాద పూజ చేసిన హీరోయిన్..
# ట్రోలర్స్‌కు ముందుగానే స్ట్రాంగ్ కౌంటర్

కథానాయిక ప్రణీత ఇటీవల తన భర్తకు పాదపూజ చేస్తున్న ఫోటోలను సోషల్‌మీడియాలో పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. అయితే గత సంవత్సరం ఇలాంటి ఫోటోస్ పోస్ట్ చేయగానే ఆమెకు నెటిజన్ల నుంచి విమర్శలు వచ్చాయి. అయితే ఈ సారి అలాంటి విమర్శలు రాకుండా ముందే అందరికి గట్టి సమాధానం ఇచ్చింది ప్రణీత.'భీమన అమవాస్య సందర్భంగా సంప్రదాయం ప్రకారం ప్రతి సంవత్సరం లానే ఈసారి కూడా నా భర్తకు పాదపూజ చేశాను. గతేడాది ఈ విషయంలో నేను విమర్శలు ఎదుర్కొన్నాను. అలా విమర్శించిన వారికి ఇది పితృస్వామ్యంలో భాగంగా కనిపిస్తుందేమో.. నాకు మాత్రం ఈ పూజ సంప్రదాయంలో ఓ భాగంలా కనిపిస్తుంది. దీనికి ఎంతో ప్రాముఖ్యత వుంది' అంటూ పోస్ట్ చేసింది ప్రణీత.



## చిరంజీవి, తమన్నా కెమిస్ట్రీ అదిరింది..
# భోళాశంకర్ నుంచి మిల్కీ బ్యూటీ ప్రోమో

టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం భోళా శంకర్ వేదాళమ్ రీమేక్‌గా తెరకెక్కుతున్న ఈ మూవీకి మెహర్‌రమేశ్ దర్శకత్వం వహిస్తున్నాడు. మిల్కీ బ్యూటీ తమన్నాఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. కాగా ఈ సినిమా నుంచి ఇప్పటికే భోళా మేనియా, జామ్ జామ్ జజ్జనక పాటలు లాంఛ్ చేయగా.. తాజాగా మిల్కీ బ్యూటి సాంగ్ ప్రోమో ను లాంఛ్ చేశారు.మిల్కీ బ్యూటీ నువ్వే నా స్వీటీ అంటూ సాగుతున్న ఈ పాటను రామజోగయ్య శాస్త్రి రాయగా.. మహతిస్వరసాగర్, విజయ్ ప్రకాశ్, సంజన కల్మంజే పాడారు. తమన్నా, చిరుపై వచ్చే ఈ పాటను స్విట్జర్లాండ్‌లో షూట్ చేసినట్టు ఇప్పటికే అప్‌డేట్ ఇచ్చేశాడు చిరంజీవి. ఈ సాంగ్ సినిమాకు హైలెట్‌గా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు మేకర్స్.ఈ చిత్రానికి మహతి స్వరసాగర్ సంగీతం అందిస్తున్నాడు. చిరంజీవి సోదరి పాత్రలో నేషనల్ అవార్డ్ విన్నింగ్ బ్యూటీ కీర్తిసురేశ్ నటిస్తోంది. భోళా శంకర్ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, క్రియేటివ్ కమర్షియల్స్ బ్యానర్‌పై అనిల్ సుంకర నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో మురళీ శర్మ, రఘుబాబు, రావు రమేశ్, వెన్నెల కిశోర్, పీ రవి శంకర్, ప్రగతి, శ్రీముఖి, బిత్తిరి సత్తి, రష్మీ గౌతమ్, ఉత్తేజ్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. భోళా శంకర్ ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో ఆగస్టు 11న గ్రాండ్‌గా విడుదల కానుంది.ఇటీవలే లాంఛ్ చేసిన భోళామేనియా,జామ్ జామ్ జజ్జనక సాంగ్స్ నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. భోళాశంకర్ కోసం చిరంజీవితోపాటు సుశాంత్ ఇతర నటీనటులు డబ్బింగ్ కార్యక్రమాలు పూర్తి చేశారు. కోల్‌కతాలోని అందమైన లొకేషన్లలో భోళా శంకర్ కీలక సన్నివేశాలను చిత్రీకరించారు.



## కార్తికేయ బెదరులంక
# 2012 నుంచి అప్‌డేట్..
# లిరికల్ సాంగ్ రిలీజ్



కార్తికేయ గుమ్మకొండ, 'డీజే టిల్లు' ఫేమ్ నేహా శెట్టి జంటగా నటించిన చిత్రం 'బెదురులంక 2012'. క్లాక్ దర్శకుడు. రవీంద్ర బెనర్జీ (బెన్నీ) ముప్పానేని నిర్మించారు. ఆగస్టు 25న చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. బుధవారం ఈ చిత్రంలోని 'సొల్లుడా శివ' అనే లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేసింది చిత్రబృందం.

'భోగమంత యిడువవు వింతగుంది రా..నువెవడివి సొల్లుడా శివా.. నువెవడివి సొల్లుడా శివ' అంటూ సాగే ఈ గీతానికి మణిశర్మ సంగీతం అందించారు. కృష్ణ చైతన్య సాహిత్యం సమకూర్చిన ఈ పాటను అనురాగ్ కులకర్ణి, పృథ్వీ చంద్ర ఆలపించారు. నిర్మాత మాట్లాడుతూ 'అవుట్ అండ్ అవుట్ హిలేరియస్ ఎంటర్‌టైనర్ ఇది. గోదావరి నేపథ్యంలో వచ్చిన రూరల్ డ్రామాలకు చాలా భిన్నంగా వుండే సినిమా

## సూపర్ థ్రిల్లింగ్‌గా హిడింబ..
# అశ్విన్‌బాబుకు హిట్టు పడ్డట్టేనా..?

అశ్విన్‌బాబు నందితా శ్వేత ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'హిడింబ' అనిల్ కన్నెగంటి దర్శకత్వం వహించిన ఈ మూవీ నేడు ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద మంచి టాక్‌తో స్క్రీనింగ్ అవుతోంది. హిడింబ అశ్విన్‌బాబు కెరీర్‌లో వన్ ఆఫ్ ది బెస్ట్ మూవీగా నిలువబోతుందని ఇప్పటివరకు వచ్చిన టాక్‌తో అర్థమవుతోంది. హైదరాబాద్ సిటీలో పలువురు మహిళలు అదృశ్యమవుతారు. ఈ కేసును చేధించే స్పెషల్ ఆఫీసర్లుగా నందిత శ్వేత, అశ్విన్ బాబు నియామకం అవుతారు. క్రిమినల్ మహిళలనే ఎందుకు టార్గెట్ చేస్తున్నాడు. స్పెషల్ ఆఫీసర్లు ఆ మహిళల కిడ్నాప్ మిస్టరీని చేధించారా..? అనే నేపథ్యంలో సాగే కథ సినిమా.రెగ్యులర్ సినిమాలతో పోలిస్తే.. సూపర్ థ్రిల్లింగ్ క్లైమాక్స్ ఎక్స్‌పీరియన్స్‌ను ఎంజాయ్ చేస్తారని అంటున్నారు ఈ సినిమా చూసిన మూవీ లవర్స్. ఈ చిత్రానికి వికాస్ బడిస బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ చింపేశారని చెబుతున్నారు. చివరి 30 నిమిషాలు అయితే అదిరిపోయిందని, సినిమా చాలా బాగుందని, థ్రిల్లింగ్ ఎలిమెంట్స్‌తో ఒక కొత్త ఎక్స్‌పీరియన్స్ ను ఇస్తుందని చెబుతున్నారు మూవీ లవర్స్.ఈ చిత్రాన్ని ఎస్వీకే సినిమాస్ బ్యానర్‌పై గంగపట్నం శ్రీధర్ తెరకెక్కించారు. రేపు విజయ్ ఆంటోనీ నటించిన హత్య సినిమా విడుదల కానుంది. మరోవైపు అన్నపూర్ణ స్టూడియో కూడా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ రెండు సినిమాలు మినహా బాక్సాఫీస్ వద్ద పెద్ద సినిమాలేవి లేకపోవడంతో హిడింబ మంచి వసూళ్లు రాబట్టడం ఖాయమని అంచనా వేస్తున్నారు ట్రేడ్ పండితులు. సినిమా కలెక్షన్లు ఎలా ఉన్నాయనే దానిపై అప్‌డేట్ రావాల్సి ఉంది.



# బీఆర్ఎస్‌లో నిస్తేజం..

# కాంగ్రెస్‌లో ఉత్తేజం

## ఈ చేరికల వెనక మర్మమేమిటీ.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కర్ణాటక ఎన్నికల ఫలితం తర్వాత ఒక్కసారిగా తెలంగాణలో పరిస్థితి మారిపోయింది. ఇప్పటిదాకా భారత రాష్ట్ర సమితితో పోరాడిన భారతీయ జనతా పార్టీ తన స్థానాన్ని కాంగ్రెస్ పార్టీకి అప్పగించింది. అప్పటినుంచి ఇప్పటిదాకా కాంగ్రెస్ పార్టీ తన మార్క్ రాజకీయాలు వదిలిపెట్టి రేవంత్ రెడ్డి బాటలో నడుస్తోంది. వ్యక్తిగత ప్రజాస్వామ్యం ఎక్కువగా ఉండే ఆ పార్టీలో రేవంత్ రెడ్డి మాట చెల్లుబాటు అవుతుండడంతో కొత్త ఉత్తేజంతో పని చేస్తోంది. అంతేకాదు ఇన్నాళ్లు తనను ఇబ్బంది పెట్టిన భారత రాష్ట్ర సమితిపై ఇప్పుడు రివెంజ్ తీర్చుకుంటున్నది. గత కాలపు పగను వడ్డీతో సహా తిరిగి చెల్లిస్తున్నది. కేటీఆర్ నుంచి గల్లి స్థాయి లీడర్ వరకు ప్రస్తుతం రేవంత్ రెడ్డి లేదా కాంగ్రెస్ జపం చేస్తున్నారు అంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇది చాలదన్నట్టు అధికార భారత రాష్ట్రానికి చేరికల రూపంలో కాంగ్రెస్ పార్టీ షాక్ ల మీద షాక్ లు ఇస్తోంది. మొన్ననే భారత రాష్ట్ర సమితి కంభం పార్లమెంటు మాజీ సభ్యుడు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తన పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్ ఇప్పుడు తాజాగా మరి కొంతమంది భారత రాష్ట్ర సమితి నాయకులను చేర్చుకొని ఎన్నికలకు ముందు కెసిఆర్ కు రిటర్న్ గిఫ్ట్ ఇస్తోంది.

### ఏం భరోసా ఇచ్చారు

మొన్నటిదాకా భారత రాష్ట్ర సమితిలో పదవులు అనుభవించిన వారు మొత్తం ఇప్పుడు ఏకపక్షంగా కాంగ్రెస్ పార్టీ వైపు ఎందుకు చూస్తున్నారు? పదవుల్లో ఉన్నవారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరాలి అని ఎందుకు అనుకుంటున్నారు? వాస్తవానికి గత కొంతకాలంగా భారత రాష్ట్ర సమితిలో వ్యక్తి స్వామ్యం పెరిగిపోయింది. కేటీఆర్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత ప్రతి చిన్న పనికి కూడా ప్రగతి భవన్ లేదా కేటీఆర్ వద్దకు వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. పైగా నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ పెద్దల పెత్తనం ఎక్కువ కావడం సాధారణంగానే ఎమ్మెల్యేలకు రుచించడం లేదు. కొంతమంది సీనియర్ నాయకులకు అనుకున్నంత స్థాయిలో గౌరవం దక్కడం లేదు. పైగా చిన్న చిన్న పనులు కూడా చేయించుకోలేని దుస్థితి తలెత్తడంతో వారు నారాజ్ అవుతున్నారు. ఇదే సమయంలో భారతీయ జనతా పార్టీ కంటే కాంగ్రెస్ పార్టీ ఒకింత బలంగా కనిపిస్తుండడంతో వారంతా కూడా అందులో చేరేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. పైగా కేసీఆర్ మీద పోరాటంలో రేవంత్ రెడ్డి దూకుడుగా వెళ్తుండడంతో చాలామంది ఆయన నాయకత్వం మీద నమ్మకం పెంచుకుంటున్నారు. ఇదే సమయంలో తనను కలిసిన వారికి రేవంత్ రెడ్డి ఖచ్చితమైన భరోసా ఇస్తున్నారు. ప్రజల్లోకి వెళ్లి వారి నమ్మకాన్ని పొందే వారికి కచ్చితంగా గౌరవం ఇస్తానని మొహమాటం లేకుండా చెబుతున్నారు. వారికి నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

### చేరికల మీద చేరికలు

కాంగ్రెస్ పార్టీలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేరిన తర్వాత మరిన్ని చేరికలు ఉంటాయని ఆరోజు ఖమ్మం వేదిక మీదనుంచే రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ విషయంలో బిజెపి మాదిరి కాకుండా ప్రకట్బందీగా రేవంత్ రెడ్డి అడుగులు వేస్తున్నారు. ఇవి దాదాపుగా సఫలీకృతం అవుతున్నాయి. తాజాగా గురువారం మహేశ్వరం మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి హస్తం కండువా కప్పుకొనున్నారు. ఆయన కోడలు రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ అనితారెడ్డి కూడా కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తోంది. ఇప్పటికే వారిద్దరి చేరికలకు సంబంధించి రేవంత్ రెడ్డి కీలక సమావేశం నిర్వహించారు. విరుద్ధతోపాటు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి, గద్వాల జడ్పీ చైర్పర్సన్ సరిత, మరో ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలు కూడా గులాబీ కండువా వదిలిపెట్టి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. అయితే ఈ చేరికలకు సంబంధించి ఇంతవరకు ఆ నేతల నోటి వెంట నుంచి ఒక్క మాట కూడా రాలేదు. అయితే వీరి చేరికలకు సంబంధించి బుధవారం రేవంత్ రెడ్డి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంట్లో చాలా సేపు మంతనాలు జరిపారు.

### పొసగకపోవడం వల్లేనా

తీగల కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరడం వెనుక చాలా పెద్ద కథ ఉన్నట్టు తెలుస్తోంది. ఎందుకంటే మహేశ్వరం నియోజకవర్గంలో కృష్ణారెడ్డి మీద 2018లో సబితా ఇంద్రారెడ్డి గెలిచారు. తర్వాత ఆమె భారత రాష్ట్ర సమితిలో చేరారు. అయితే ఈసారి టికెట్ ఆమెకే దక్కుతుందని భావించిన కృష్ణారెడ్డి కాంగ్రెస్ పార్టీ వైపు వెళ్లారని ప్రచారం జరుగుతోంది తనతో పాటు కోడలు అనితారెడ్డిని కూడా కాంగ్రెస్ పార్టీలో చేర్పించేందుకు కృష్ణారెడ్డి మంతనాలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఇదే సమయంలో అనిత రెడ్డి భారత రాష్ట్ర సమితి జెడ్పిటిసి సభ్యులతో కలిసి గోవా పర్యటనకు వెళ్లారు. ఆమె కాంగ్రెస్లో చేరుతారా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. అయితే దీనిపై ఆమెను ప్రశ్నించినప్పుడు తాను భారత రాష్ట్ర సమితిలోనే ఉంటానని తెలిపారు. తన మామ కృష్ణారెడ్డి గురించి తెలియదని ప్రకటించారు. ఇక ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో పాటు భారత రాష్ట్ర సమితి మాజీ ఎమ్మెల్యేలు ఇద్దరు, గద్వాల జడ్పీ చైర్పర్సన్ సరిత, గద్వాల మాజీ ఎమ్మెల్యే గట్టు భీముడు, ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత సునీల్ రెడ్డి, ఖర్గే సమక్షంలో గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరే అవకాశం కనిపిస్తోంది. అయితే స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే వల్ల తనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, వీటి గురించి పార్టీ పెద్దలకు చెప్పినప్పటికీ పట్టించుకోవడం లేదని గద్వాల జడ్పీ చైర్పర్సన్ సరిత అంటున్నారు. అందుకే తాను పార్టీ మారుతున్నానని ప్రకటించారు. కేవలం తాము మాత్రమే కాకుండా ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి చాలామంది కాంగ్రెస్ పార్టీలో చేరుతారని ఆమె చెబుతున్నారు.

# నిర్బంధ అరెస్టులు మాకు కొత్తేమి కాదు

## – ఈటల రాజేందర్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) నిర్బంధించినంత మాత్రాన తమ పోరాటం ఆగదని, తమకు అరెస్టులు, నిర్బంధాలు కొత్త కాదని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ఘాటుగా స్పందించారు. బాటసింగారంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళను పరిశీలించేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్టులు, హౌస్ అరెస్టులు చేయడాన్ని గురువారం ఈటల రాజేందర్ తీవ్రంగా ఖండించారు. ప్రతిసారీ అధికార పార్టీకి ఇది ఒక అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో నిరసనలు తెలిపే హక్కు ప్రతిపక్షాలకు ఉందన్నారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే బాధ్యత ప్రతిపక్షాలుగా తమపై ఉందన్నారు.కానీ కేసీఆర్ నిరంకుశంగా వ్యవహరిస్తున్నారని ఈటల మండిపడ్డారు. తాటాకు చప్పుళ్లకు ఎవరూ భయపడరని ఈటల పేర్కొన్నారు. కేసీఆర్ తన తీరు మార్చుకోవాలని, లేదంటే బీఆర్ఎస్‌ను ప్రజలు ఖతం చేయడం ఖాయమని హెచ్చరించారు. డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇస్తా అని చెప్పి మోసం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు అందరినీ వెంటనే బేషరుతుగా విడుదల చేయాలని ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు.

# వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండాలి:మంత్రి హరీష్ రావు



**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వైద్యారోగ్య శాఖ సన్నద్ధత ప్రజారోగ్య పరిరక్షణ విషయంలో తీసుకోవాల్సిన చర్యలపై ఆర్థిక, వైద్యారోగ్య మంత్రి హరీశ్ రావు గురువారం సమీక్షించారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలన్నారు. సబ్ సెంటర్ స్థాయి నుంచి హైదరాబాద్ నగరంలోని ప్రధాన ఆసుపత్రుల వరకు వైద్య సిబ్బంది పూర్తి సంసిద్ధతతో ఉండి ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా చూడాలని తెలిపారు. ఎమర్జెన్సీ వైద్య సేవలు అందించే విషయంలో అవసరమైతే హెలికాప్టర్ సేవలు వినియోగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ప్రజలకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు గాను రాష్ట్ర స్థాయిలో స్టేట్ లెవల్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 040-24651119 ఏర్పాటు. 108, 102 వాహన సేవలు పూర్తి స్థాయిలో వినియోగించాలి అన్నారు. గర్భిణులు, డయాలసిస్ పేషెంట్లకు వైద్య సేవలు అందించే విషయంలో ప్రత్యేక దృష్టి పెట్టాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ హాస్టళ్లలో ఆయా పరిధిలోని ఏఎన్ఎం, మెడికల్ ఆఫీసర్స్ వెళ్లి సందర్శించాలన్నారు. కలుషిత ఆహారంపై అవగాహన పెంచాలని మంత్రి హరీశ్ రావు అన్నారు.

# జడివానకు జంటనగరాల ప్రజల ఇబ్బందులు చూడతరమా

**- సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలు - పాలకుల పరిపాలన తీరుపై మండిపాటు**





**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** ఎడతెరిపిలేకుండా గత రెండ్రోజులుగా జడివాన జంటనగరాలా ప్రజల్ని చుట్టూ ముట్టింది.మొన్నంటి నుంచి దంచ్చి కొడుతున్న వానకు హైదరాబాద్ ప్రజలు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు.కొన్ని ప్రాంతాల్లో ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలిచిపో వడంతో కాలనీ వాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఇక ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల

అయితే గత రెండ్రోజులుగా వర్షల వల్ల వారి బాధలు వర్ణనా తీతం.సికింద్రాబాద్కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలకు వరదముంపువల్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న నేపథ్యంలో పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాలు చెరువులు కుంటలు దర్శనం ఇస్తున్నాయి. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు దిగువన ఉన్న కంటోన్మెంట్ పరిధిలో ఉన్న కాలనీలను చుట్టు ముట్టడమే

కాకుండా, స్థానికులను ఇంటికే పరిమితంచేసింది.ముఖ్యంగా అల్వాల్, ఓల్డ్ బోయిన్పల్లి నుంచి వచ్చే వర్షం నీళ్ల తాకిడికి బోయిన్పల్లి లో ఉన్న రామన్న కుంటలో పరిమితి మించి నీళ్ళు చేయడం వల్ల కింద ఉన్న కాలనీ వైపు రెండు అడుగుల మేర నీటి ఉద్రిక్తత తో ప్రవహి స్తుంది. గతంలో 2020 లో ఇలానే భారీ నుంచి అతి భారీ వర్షాలు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ లోతట్టు ప్రాంతాల్లోని ఏరియా లో ప్రజల ఇండ్లల్లో నాలుగు, ఐదు అడుగుల నీరు చేరడంతో వారిని ఎంత ఇబ్బందులకు గురి చేసిన విషయం మరువక ముందే గడిచిన మూడున్నర సంవత్సరాల తరువాత మళ్ళీ అదే స్థాయిలో వర్షాలు కురిస్తు న్న నేపథ్యంలో బోర్డు పరిధిలో ఉన్న ఐదో వార్డు కు చెందిన సామాజిక కార్యకర్త తెలుకుంట సతీష్ గుప్తా సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సిఇఓ మధుకర్ నాయక్ కు ఓ వినతి పత్రం అందజేశారు. కంటోన్మెంట్ పరిధిలో లోతట్టు ప్రాంతాలు, దోమల నివారణ కోసం ఫాకింగ్, అదే విధంగా జిహెచ్ఎంసి తరహాలో అత్యవసర సమయంలో అందుబాటులో ఉండే విధంగా డిజాస్టర్ మేనేజ్మెంట్ టీంలను, బోర్డు కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలుకుంట సతీష్ వివరించా రు.అలాగే గతంలో ముందస్తు జాగ్రత్తలు పాటించకపోవడంతో ఎన్నో అనర్థాలు చోటు చేసుకున్న



విషయాలు మరిచి పోవద్దు అన్నారు.ముడెళ్ల క్రితం కురిసిన భారీ వర్షాలకు బోర్డు పరిధిలో ఉన్న పలు కాలనీలో పడవలు,జెసిబీలతో ప్రజల ప్రాణాలు కాపాడిన విషయాన్ని గుర్తుచేశారు.

ఇప్పటికైనాఅధికారులు నిద్ర లేచి బోర్డు పరిధిలో ఉన్న సర్కిల్ కార్యాలయం వద్ద "టోల్ ఫ్రీ" నెంబర్ ద్వారా ప్రజలకి అందుబాటులో ఉండాలని విజ్ఞప్తి చేశారు సతీష్ గుప్తా.నిన్న ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా బోర్డు పరిధిలో ఉన్న బొల్లారం, తిరుమల గిరి, బోయిన్పల్లి, డైమండ్ పాయింట్, సెంటర్ పాయింట్,కార?నా, జూబ్లీ బస్ స్టాండ్ పరిసర ప్రాంతాల్లో జడివాన వల్ల ప్రజలు ఇంటికే పరిమితం అయ్యారు.కంటో న్మెంట్ నియోజకవర్గం పరిధిలో నాలలు నీళ్ళు ప్రమాద స్థాయిలో నీటి ప్రవాహం ప్రవహించడమే కాకుండా కొన్ని చోట్ల వంతెన నుంచి కూడా వర్షం నీళ్లు ప్రవహించడం స్థానికులను భయాందోళనలకు గురిచేస్తుంది.

### సిఇఓ మధుకర్ నాయక్ విజ్ఞప్తి..

నగరంలో గత రెండ్రోజులుగా కురుస్తున్న వర్షాలు, అదే విధంగా ఈ జడివాన మరో మూడ్రోజులు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపిన విషయాన్ని గుర్తు చేస్తూ, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఏమైనా అత్యవసరంగా ఉంటేనే బయటికి వెళ్లాలని సూచించారు.ఏమైనా అర్జెంట్ ఉంటే స్థానికుల సహాయంతో లేదా, బోర్డు అధికారులకు సమాచారం అందజేయాలని, అలాగే నాల పరిసర ప్రాంతాల్లో నివసించే ప్రజలు చాలా అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు.

# తెలంగాణలో బీఎస్పీ ఒంటరి పోరు




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బహుజన్ సమాజ్ పార్టీ(బీఎస్పీ) అధినేత్రి మాయావతి కీలక నిర్ణయం తీసుకున్నారు. త్వరలో జరగనున్న తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ప్రకటించారు. తెలంగాణతో పాటు త్వరలో ఎన్నికలు జరగునున్న రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోనూ బీఎస్పీ ఒంటరిగానే పోటీ చేస్తుందన్నారు. ఈ సందర్భంగానే వచ్చే ఏడాది జరిగే సార్వత్రిక ఎన్నికల్లోనూ ఉత్తరప్రదేశ్‌లో ఎలాంటి పొత్తులు లేకుండానే ఎన్నికల బరిలోకి దిగనున్నట్లు పేర్కొన్నారు.ప్రతిపక్షాలు అధికారికంగా 26 పార్టీల ఎ.ఔ.ఆ.ఎ.ం కూటమి ఏర్పాటు, అధికార బీజేపీ నేతృత్వంలోని 38 పార్టీల ఎన్‌డీఏ సమావేశాన్ని నిర్వహించిన ఒక రోజు తర్వాత.. బీఎస్పీ చీఫ్ మాయావతి తన పార్టీ ఏ పక్షంతోనూ కలిసి వెళ్లదని, రెండింటికీ దూరంగా ఉంటుందని, రానున్న ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తుందనన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడిన ఆమె ఈ విధమైన ప్రకటన చేశారు. అయితే హర్యానా, పంజాబ్ తదితర రాష్ట్రాల్లో మాత్రం ప్రాంతీయ పార్టీలతో కలిసి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశం ఉందన్నారుఇంకా కాంగ్రెస్ అధికారంలోకి

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588